హైదరాబాద్ వార్త

కళలు ,సంస్కృతి సంప్రదాయాలు కాపాడేది మహిళలే

కళాకారిణుల నృత్యప్రదర్శనల్లో ఒక దృశ్యం

నాంపల్లి, మార్చి 18 ప్రభాతవార్త : అనాదిగా వస్తున్న భారతీయ సంస్కృతి, కళలు, సంప్రదాయాలను, వసుధైక కుటుంబ వ్యవస్థను కాపాడుతుంది ప్రముఖంగా మహిళలేనని ప్రముఖ పాత్రికేయుడు, హాస్యబ్రహ్మ శంకర నారాయణ అన్నారు. శ్రీరాగరమ్య సంస్థ వ్యవస్థాపకురాలు రమ్యానాయుడు సభాధ్యక్షతన సంస్థ ఆధ్వర్యంలో నాంపల్లిలోని పొట్టి శ్రీరాములు తెలుగు విశవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో వనితా! నీకు వందనం పేరున నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన శంకర నారాయణ, ఆత్మీయ అతిథులు కోర్టు సీనియర్ సూపరింటెండెంట్ పి.వి.పి.అంజనీకుమారి, మాజీ పోలీసు అధికారిణి ప్రేమారెడ్డి తదితరులతో కలిసి జ్యోతిప్రకాశనంచేసి గత ఆరేళ్లుగా శ్రీరాగరమ్య సంస్థ ఉభయ తెలుగురాష్ట్రాల్లో మూడువందలకుపైగా కార్యక్రమాలు నిర్వహించి ప్రోత్సహించడం విశేషమని, నేటి సంగీత నత్య ప్రదర్శనల్లో పాల్గొన్న మహిళలను ఎంతగానో అభినందించారు. అనంతరం సంగీత నృత్య గురువులు కల్పన, లక్ష్మి, శిరీష, అనంతలక్ష్మి, చక్రి మాస్టారు, అపర్ణలతోపాటు కళాకారులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బాలికలు, మహిళామణులు ప్రదర్శించిన వివిధ సంగీత, నృత్యప్రదర్శనలు ఆసాంతం విచ్చేసిన ప్రేక్షకులకు కనుల, వీనులవిందుచేసి కళాప్రపంచంలో విహరింపజేశాయి.

తరిగిపోతున్న సెంట్రల్ వర్సిటీ భూములు

-తెలంగాణ తొలి దశ ఉద్యమంలో ఏర్పాటు చేసిన ప్రతిష్టాత్మక యూనివర్సిటీ
-భవిష్యత్ అవసరాలకు భూములు కరువవుతున్న వైనం
-40ఏళ్లలో 700ఎకరాల సంతర్పణం



భూముల వేలానికి వ్యతిరేకంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులు



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వేలం వేసేందుకు సిద్ధమైన వర్సిటీ భూములు

గచ్చిబౌలి, మార్చి 18 ప్రభాతవార్త

ప్రతిష్టాత్మక హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములు ప్రభుత్వాలకు ఫలహారంగా మారుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్య దోరణి, అనాలోచిత నిర్ణయాల కారణంగా యూనివర్సిటీకి కేటాయించిన భూములు హారతి కర్పురంగా తరగిపోతున్నాయి. యూనివర్సిటీ భూములు రోజు రోజుకు తరగిపోతుండడంతో భవిష్యత్ అవసరాలను భూమి కొరత ఏర్పడే ప్రమాదం ఉందని వర్సిటీ వర్గాలు ఆందోళన చెందుతున్నాయి. తెలంగాణ తొలిదశ ఉద్యమ సమయంలో ఏర్పడిన ప్రతిష్టాత్మక యూనివర్సిటీ ఇంతింతై వటుడింతై అన్న చందంగా దేశంలో అగ్రగామి యూనివర్సిటీలో ఒకటిగా మారింది. రెండు తెలుగు రాష్ట్రాల విద్యార్థులకు నేడు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ప్రవేశం ఓ గోల్‌గా మారింది. తెలంగాణ తొలి దశ ఉద్యమం తీవ్ర రూపం ఉవ్వెత్తున ఎగిసిన సమయంలో 1973లో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీని ఏర్పాటు చేశారు. తెలంగాణ ప్రాంతంలో విద్య రంగంలో కొనసాగుతున్న నిర్లక్ష్యాన్ని తగ్గించేందుకు సిక్స్ పాయింట్ పార్ములా కింద మొత్తం 2500 ఎకరాల విస్తీర్ణంలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీని ఏర్పాటు చేశారు. సెంట్రల్ యూనివర్సిటీ తొలి వైస్ చాన్సలర్‌గా బాధ్యతలు స్వీకరించిన విసి గురు భక్ష సింగ్ ముందు చూపుతో ఆలోచించి యూనివర్సిటీ భూముల రక్షణ కోసం చుట్టూ ఎంతో వ్యయప్రయాసలకు ఓర్చి ప్రహరీ నిర్మాణం చేపట్టారు. కానీ చట్టంలో ఉన్న లొసుగుల కారణంగా రాష్ట్ర ప్రభుత్వాలు వర్సిటీ భూములను హారతి కర్పురం చేస్తున్నాయి. ఎక్కడ ఏ అవసరం వచ్చినా వర్సిటీ భూములనే కొల్లగొడుతున్నాయి.

40 ఏళ్లలో 700 ఎకరాలు సంతర్పణం...

ఓవైపు విద్యలో అంతకంతకూ రాణిస్తూ దేశంలోనే అగ్రగామి యూనివర్సిటీగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ రూపాంతరం చెందగా, మరోవైపు వర్సిటీ భూములు రోజురోజుకు తరగిపోతున్నాయి. 2500 ఏకరాల విస్తీర్ణంలో 1973లో ఏర్పడిన యూనివర్సిటీ భూముల్లో గత 40 ఏళ్ల కాలంలో 700 ఎకరాలు పరాధీనమయ్యాయి. ప్రభుత్వ అవసరాలతో పాటు ప్రైవేటు సంస్థలకు సైతం యూనివర్సిటీ భూములనే దారాదత్తం చేస్తున్నారు. ఉమ్మడి రాష్ట్రంలోనే ఈ భూముల సంతర్పణ యదేచ్ఛగా కొనసాగగా, తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు అనంతరం సైతం వర్సిటీ భూములు తరగిపోతున్నాయి. ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గంలో ఇద్దరు మంత్రులు హెచ్‌సియు విద్యార్థులే ఉన్నా వర్సిటీ భూములు మాత్రం అన్యాక్రాంతం కాకుండా అడ్డుకోలేకపోతున్నారు. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా ఇప్పటికే 700 ఎకరాలు వివిధ సంస్థలకు కేటాయింపులు జరుగగా, ప్రస్తుతం మరో 400 ఎకరాల హెచ్‌సియు భూములకు ఎసరు పడింది.

వర్సిటీ చుట్టు ప్రక్కల మొత్తం హెచ్‌సియు భూములే...

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ఏర్పాటు సమయంలో 2500 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న యూనవర్సిటీ ప్రస్తుతం 1800 ఎకరాలకు పరిమితం కాగా, అందులోనూ 400 ఎకరాల భూముల వేలానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైంది. గతంలో వర్సిటీకి చెందిన భూముల్లో ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్(ఐఎస్‌బి)కి 260 ఎకరాలు, టిఐఎఫ్‌ఆర్‌కు 200 ఎకరాలు, ఎఐఎబికి 100 ఎకరాలు, త్రిపుల్‌ఐటికి 60 ఎకరాలు, నియాబ్‌కు 30 ఎకరాలు, హెచ్‌సియు ఆర్‌టిసి డిపోకు 9 ఎకరాలు, గచ్చిబౌలి స్టేడియం, శేరిలింగంపల్లి జీహెచ్‌ఎంసీ కార్యాలయం, విద్యుత్ సభ్ స్టేషన్, టిమ్స్ ఆసుపత్రి వంటి ప్రభుత్వ కార్యాలయాలకు సైతం భూములు కేటాయించారు. వీటితో పాటు టిఎన్‌జిఒ కాలనీకి రహదారి కోసం 20 ఎకరాల హెచ్‌సియు భూమిని కోల్పోయింది.

వేలం'వెర్రి'...

యూనివర్సిటీకి చెందిన మరో 400 ఎకరాల భూములను తెలంగాణ ప్రభుత్వం వేలం వేసేందుకు ప్రయత్నించడం ప్రస్తుతం వివాదస్పదంగా మారింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హయాంతో నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 400 ఎకరాల హెచ్‌సియూ భూములను ఐఎంజి అకాడమిక్స్, భారత్ సంస్థలకు కేటాయించారు. ఈ కేటాయింపులు ఎటువంటి క్యాబినెట్ ఆమోదం లేకుండా చేయడంతో వివాదం ఏర్పడింది. అనంతరం వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సదరు కేటాయింపులను రద్దు చేయడంతో ఐఎంజి, భారత్‌లు కోర్టును ఆశ్రయించాయి. దీంతో 20 ఏళ్లుగా కోర్టులో నలిగిన వివాదం చివరికి గత సంవత్సరం చివరలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు వచ్చింది. సదరు కేటాయింపులు రద్దు చేస్తూ 400 ఎకరాల భూములు ప్రభుత్వానివేనని తీర్పు చెప్పింది. దీంతో రాష్ట్ర ప్రభుత్వం చెంతకు చేరిన సదరు భూములను వేలం వేసి ప్రభుత్వ ఖజానా నింపుకునేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధమైంది. యూనివర్సిటీకి చెందిన భూములు తీసుకోవాలంటే ప్రత్యామ్నాయంగా మరో చోట భూములు కేటాయించాలి. కానీ ప్రభుత్వం ఓవైపు కేటాయింపులు చేయకుండా ఉన్న భూములను మొత్తం దరాదత్తం చేస్తుంది. ఈ విషయమై వర్సిటీకి చెందిన విద్యార్థులు, ఉద్యోగులు, విద్యార్థి సంఘాలు ఆందోళనకు పూనుకోవడంతో రాజకీయ వర్గాల నుంచి సైతం మద్దతు లభించింది. ప్రతిపక్ష రాజకీయ పార్టీలు సైతం ఆందోళనకు దిగడంతో ప్రస్తుతం రాష్ట్రంలో వర్సిటీ భూముల వేలం హాట్‌టాపిక్‌గా మారింది.

బడ్జెట్‌పైనే బల్దియా ఆశలు..

-ప్రభుత్వానికి రూ. 7208కోట్ల ప్రతిపాదనలు
-హెచ్‌సిటీ పనులు, నాలాల అభివృద్ధి
-అప్పులు, భూసేకరణ కొరకు ప్రతిపాదన

హైదరాబాద్, మార్చి 18,ప్రభాతవార్త:

రాష్ట్ర బడ్జెట్ పై జిహెచ్‌ఎంసి భారీగా ఆశలు పెట్టుకుంది. అభివృద్ధిని పరుగులు పెట్టించడంపాటు అప్పుల తీర్చడానికి సాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. అందుకు రాష్ట్ర బడ్జెట్ లో రూ. 7208 కోట్లు కేటాయించాలని విజ్ఞప్తి చేసింది. ప్రధానంగా హెచ్‌సిటీ పనుల కోసం రూ.4 వేల కోట్లు కావాలని కోరింది. అలాగే అప్పులు తీర్చడానికి క్రెడిట్ సర్వీసు (అప్పులు తీర్చేందుకు)కింద రూ.1200 కోట్లు కేటాయించాలని, అలాగే క్యాపిటల్ ఎక్స్‌పెండేచర్‌కు 1000కోట్లు ,ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ కి రూ.500 కోట్లు, 107 ప్రాపర్టీ టాక్స్ (ప్రభుత్వభవనాలకు సంబందించింది)వెయికిల్ టాక్స్ 75కోట్లు, భూసేకరణకు 200కోట్లు కేటాయించాలని కోరింది. గతేడాది రూ.3300 కోట్లు కేటాయించాలని కోరగా, అప్పట్లో ప్రభుత్వం రూ.2650 కోట్లను బడ్జెట్ లో కేటాయించింది. ఇందులో రూ.1326 కోట్లను విడుదల చేసిన విషయం తెలిసిందే. అయితే ఇప్పుడు 7208కోట్లు కోట్లు కావాలని కోరడంతో ఎన్ని నిధులు కేటాయిస్తుందన్నది తేలాల్సి ఉంది. జీహెచ్‌ఎంసీ అయితే ఈ సారి నిధులపై చాలా ఆశలు పెట్టుకుంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం హాయంలో ప్రభుత్వం నిధులు ఇవ్వకపోవడంతో ఇప్పటికి కూడా ఆర్థికంగా కోలుకోలేకపోతుంది. అలాగే ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టడం ఒకెత్తయితే వాటి కోసం భూసేకరణ మరో ఎత్తు. ప్రభుత్వం కేటాయించిన రూ.7032కోట్లల్లో భూసేకరణ కోసమే అధిక నిధుల అవుతాయని అధికారులు చెపుతున్నారు. భూసేకరణ పాత బకాయిలు రూ.500కోట్ల వరకు పెండింగ్ ఉన్నాయి. ఈ భారాన్ని ప్రభుత్వమే భరిస్తే బల్దియాకు ఉపశమనంగా ఉంటుందని అధికారులు భావిస్తున్నారు.

హెచ్‌సిటీ పనులు..

నగరంలో చేపట్టే పనుల్లో హెచ్‌సిటీ పనులే ఎంతో కీలకం మారాయి.హెచ్‌సిటి ద్వారా రూ 7,032 కోట్లతో 25 పనులలో ఫ్లై ఓవర్లు, అండర్‌పాస్‌లు, ఆర్‌ఓబీల నిర్మాణాలను బల్దియా చేపట్టింది. వీటితో పాటు రోడ్డు విస్తరణలకు సంబంధించి మరో 13 పనులు చేపట్టనుంది. ఇందులో ప్రధానంగా కేబీఆర్ పార్కు చుట్టూ ఫ్లై ఓవర్లు, అండర్ పాస్‌లను రెండు ప్యాకేజీల కింద చేపట్టనున్నారు. వీటికి టెండర్లు కూడా పిలిచారు. రూ.580 కోట్ల అంచనా వ్యయంతో కేబీఆర్ పార్కు ఎంట్రెన్స్ జంక్షన్, జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ జంక్షన్, ముగ్ధా జంక్షన్ రెండు స్టీల్ బ్రిడ్జిలు, మూడు అండర్ పాస్‌లను నిర్మించనున్నారు. ఈపనులన్నీ మొదటి ప్యాకేజీ కింద చేయనున్నారు. ఇక రూ.510 కోట్లతో సెకండ్ ప్యాకేజీ కింద పనులు చేయనున్నారు. రోడ్డు నెంబర్ 45 జంక్షన్, ఫిల్మ్‌నగర్ జంక్షన్, మహారాజా అగ్రసేన్ జంక్షన్, క్యాన్సర్ హాస్పిటల్ జంక్షన్లలో నాలుగు స్టీల్ బ్రిడ్జిలు, నాలుగు అండర్ పాస్‌లను నిర్మించనున్నారు. వీటిలో సగం నిధులు స్ట్రక్చర్ నిర్మాణానికి అయితే మరో సగం భూసేకరణకే కేటాయించాల్సి వస్తుందని అధికారులు చెపుతున్నారు. అలాగేహెచ్‌సిటీ పనుల్లో భాగంగానే నాలాల అభివృద్ధి చేయాలని జిహెచ్‌ఎంసి నిర్ణయించంది. అందుకు ప్రత్యేకంగా మాస్టర్ ప్లాన్ కూడా రూపొందించాలని కమిషనర్ ఇలంబర్తి ఇప్పటికే అధిఆకారులను ఆదేశించిచారు. అధికారులు అందించే మాస్టర్ ప్లాన్ ఆధారంగానే పనులు చేయనున్నట్టనున్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం స్టాటజిక్ నాలా డెవలప్‌మెంట్ ప్లాన్(ఎస్ఎన్డీపీ) మొదటి దశలో 37 నాలాల పనులు చేపట్టింది. ఇందులో నాలుగు పనులు మినహా అన్ని పూర్తయ్యాయి. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత హెచ్‌సిటీలోనే ఈ పనులు చేయాలని నిర్ణయించింది. రెండో దశలో రూ.5,135 కోట్లతో సిటీతోపాటు శివారు మున్సిపాలిటీల్లో 415 పనులు చేపట్టాలని నిర్ణయించారు. గ్రేటర్ పరిధిలో ఇప్పటికే కొన్ని పనులకి సంబంధించి టెండర్లు కూడా పూర్తయ్యాయి.

ఆర్టీసి బస్సు కింద పడి డెలివరీ బాయ్ మృతి

గచ్చిబౌలి, మార్చి 18 ప్రభాతవార్త : కొండాపూర్‌లో మంగళవారం సాయంత్రం చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదంలో ఓ డెలివరీ బాయ్ మృతిచెందాడు. గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు పోలీసుల కథనం ప్రకారం... ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఈస్ట్ గోదావరికి చెందిన సతీష్(22) నగరానికి వచ్చి మియాపూర్ గోపాల్ నగర్‌లో నివాసం ఉంటూ జోమాటో డెలివరీ బాయ్‌గా పనిచేస్తున్నాడు. కాగా సోమవారం ఉదయం ఈస్ట్‌గోదావరి నుంచి రైల్వే పరీక్ష రాసేందుకు సతీష్ బావ రాయుడు సత్య లోకేష్(23) నగరానికి వచ్చాడు. కాగా మంగళవారం మద్యాహ్నం 2 గంటల ప్రాంతంలో సతీష్ తన ద్విచక్రవాహనం మీద లోకేష్‌ను ఎక్కించుకొని కొండా పూర్ నుంచి మియాపూర్ వైపు వెళ్తున్నాడు. మార్గమద్యలో కొండాపూర్‌లోని కిమ్స్ ఆసుపత్రి నూతన భవన సముదాయం ముందు వీరు ప్రయాణిస్తున్న వాహనం అదుపుతప్పగా, వాహనం నడుపుతున్న సతీష్ ప్రమాదవశాత్తు పక్కనే వెళ్తున్న ఆర్‌టిసి బస్సు వెనుక టైర్ కింద పడిపోయాడు. ఈ ప్రమాదంలో బస్సు టైరు సతీష్ తలపై నుంచి వెళ్లడంతో తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతిచెందాడు. ద్విచక్రవాహనం వెనుక ఉన్న లోకేష్‌కు స్వల్ప గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న గచ్చిబౌలి పోలీసులు సంఘటనా స్థలికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

భగవంతాపూర్‌లో వ్యక్తిపై కత్తితో దాడి

బేగంపేట మార్చి 18ప్రభాతవార్త : బేగంపేటలో సినీఫక్కీలో ద్విచక్ర వాహనంపై వచ్చిన దుండగులు ఓ వ్యక్తిపై కత్తితో దాడి చేయడంతో అతను రక్తమోడుతున్న చేతితో కొంత దూరం పరుగెత్తికెళ్లి గగన్ విహార్ కాలనీ పార్కు వద్ద పడిపోయాడు.ఈ సంఘటన మంగళవారం సాయంత్రం గం 5ల సమయంలో చోటు చేసుకుంది.అందిన సమాచారం మేరకు వివరాలిలా ఉన్నాయి.బేగంపేట భగవంతాపూర్ కాలనీ గణేష్ ఆలయం పక్క గల్లీలోని ఓ ఇంట్లో వెంకటేష్ యాదవ్ (35) కిరాయికి ఉంటున్నాడు.అతను ఆటో ట్రాలీ నడిపిస్తుంటాడు. మంగళవారం సాయంత్రం సమయంలో వెంకటేష్ యాదవ్ ఆటో ట్రాలీని అనుసరించి వచ్చిన దుండగులు అతను ఆటో టీఎస్ 10యూ సీ 2925ను పార్కుచేసి వెళుతున్న సమయంలో ద్విచక్రవాహనంపై వచ్చిన దుండగులు అతనిపై కత్తితో దాడి చేసారు.దాడిలో వెంకటేష్ యాదవ్‌కు ఎడమ చేతిపై తీవ్ర గాయం అయి రక్తస్రావం కావడంతో అతను పరుగెత్తుకుంటూ గగన్ విహార్ కాలనీ పార్కు వద్దకు వెళ్లి అక్కడ కింద పడిపోయాడు.ఇదే సమయంలో స్థానికులు ఎక్కువగా ఉండటంతో దాడి చేసిన నిందితులు అదే ద్విచక్రవాహనంపై పారిపోయారు.స్థానికులు వెంటనే సమాచారాన్ని బేగంపేట పోలీసులకు తెలియజేయడంతో వారు సంఘటనా స్థలానికి చేరుకున్నారు.గాయపడిన వెంకటేష్ యాదవ్ ను చికిత్సకోసం అంబులెన్స్‌లో గాంధీ ఆస్పత్రికి తరలించారు.విషయం తెల్సుకున్న బేగంపేట ఇన్స్‌పెక్టర్ బదన ప్రసాదరావు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలను సేకరించారు.నిందితుల జాడ కోసం సమీపంలోని సీసీ కెమెరాలను పరిశీలిస్తున్నారు.నిందితులు ఎటు వైపు నుంచి వచ్చారు.ఎటువైపు వెళ్లారు.ఏ ప్రాంతంలో దాడి చేసారు అన్న ఆధారాలను పోలీసులు సేకరిస్తున్నారు.

దొంగ అరెస్ట్..కారు స్వాధీనం..

పంజగుట్ట, మార్చి 18 (ప్రభాతవార్త): వైన్‌షాప్ ముందు పార్క్ చేసిన ఖరీదైన కారును దొంగిలించిన వ్యక్తిని అరెస్ట్ చేసి కారును స్వాధీనం చేసుకున్నారు. పంజగుట్ట ఏసీపీ మోహన్‌కుమార్ మంగళవారం వివరాలు వెల్లడించారు. అమీర్‌పేటలోని గ్రీన్ పార్క్ హోటల్ ఎదురుగా ఉన్న రిలాక్స్ సంధ్య వైన్స్ షాప్ వద్ద కారును పార్క్ చేసి వైన్ షాప్‌లోకి వెళ్ళాడు. ఆ సమయంలో గుర్తు తెలియని వ్యక్తి కారును పక్కన పెట్టి దుకాణం వైపు వెళ్లి, కారు ఎక్కి అమీర్‌పేట వైపు వెళ్లి, త్వరగా వెళ్లి అక్కడి నుండి వెళ్లిపోయాడని పేర్కొన్నాడు. ఈ విషయమై పంజగుట్ట పోలీసులకు ఫిర్యాదు అందింది.దర్యాప్తులో భాగంగా, విశ్వసనీయ సమాచారం మేరకు మంగళవారం మోనప్ప జంక్షన్‌లో ఒక నిందితుడిని అరెస్టు చేసి, పై కారును స్వాధీనం చేసుకుని కోర్టు ముందు హాజరుపరిచారు. నాందేడ్, మహారాష్ట్రకు చెందిన దిగబర్ రఘునాథ్ ఖండేరేగా గుర్తించారు. నిందితుడిని పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన బి. శోభన్, పోలీస్ ఇన్‌స్పెక్టర్ , బి. శ్రావణ్ కుమార్ డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్,. నరేష్, సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ , సిబ్బంది ని ఏసీపీ అభినందించారు.

దొంగలు బాబోయ్ ..దొంగలు..

-వరుస దొంగతనాలతో బెంబేలెత్తుతున్న హిల్స్ వాసులు

పంజగుట్ట, మార్చి 18 (ప్రభాతవార్త): వరుస దొంగతనాలతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. దొంగలు ఈజీగా దొంగలు ఇళ్ళలోకి చొరబడి దర్జాగా తమ పని చేస్తూ పోలీసులకు సవాల్ విసురుతున్నారు. గత నాలుగు రోజుల క్రితం ఫిలింనగర్‌లో సినీ హీరో విశ్వక్‌సేన్ సోదరి ఇంటిలో దొంగలు చొరబడి విలువైన బంగారు ఆభరణాలు దోచుకుని వెళ్ళిపోయారు. అదేవిధంగా జూబ్లీహిల్స్‌లో బీజేపీ యంపీ డీకె అరుణ ఇంటిలోకి ఆగంతకుడు చొరబడి ఇల్లంతా కలియతిరిగి ఏమీ దోచుకోకుండానే రెక్కీ నిర్వహించి వెనుదిరిగాడు. తాజాగా షేక్‌పేట పరిధిలో ఓ కుటుంబం దుబాయ్ నుండి గత కొంతకాలం క్రితం నగరానికి వచ్చి ఉంటున్నారు. మంగళవారం వేకువజామున ఓ ఫంక్షన్‌కు వెళ్ళి వచ్చి చూసేసరికి విలువైన బంగారు ఆభరణాలు, నగదు భారీగా దోచుకున్నారు. ఇలా వరుస దొంగతనాలు జరుగుతుండడంతో బంజారాహిల్స్, జూబ్లీహిల్స్,ఫిలింనగర్ ప్రాంతాల వాసులు భీతిల్లుతున్నారు. వేసిన తలుపులు వేసినట్లుగానే ఉంటున్నాయి.కానీ ఓదో ఒక రూపంలో దొంగలు ఈజీగా ఇళ్ళలోకి చొరబడుతున్నారని, అయితే ఇక్కడ విశేషమేమిటంటే కోట్లాది రూపాయలు వెచ్చింది ఇల్లు కట్టుకున్నవారు తమ భద్రత గురించి ఎందుకు ఆలోచించరో అర్థం కావడంలేదని ఓ రిటైర్డ్ పోలీస్ అధికారి వ్యాఖ్యానించారు. మధ్య తరగతి వారే తమకున్న చిన్నపాటి ఇళ్ళలో పూర్తిస్థాయిలో భద్రతతో తమ ఇళ్లను దొంగలబారిన పడకుండా సురక్షితంగా ఉంచుకుంటారని, కానీ ధనికులు ఎక్కడో ఒక పొరపాటు, నిరక్ష్యం కారణంగా దొంగలకు దారులు చూపిస్తుంటారని ఆయన వ్యాఖ్యానించారు. పోలీసు గస్తీలు ముఖ్యంగా రాత్రి, మధ్య రాత్రి సమయాలలో ఎక్కువగా జరుగుతుంటాయి. కానీ దొంగలు తెలివిగా వేకువ జాము సమయాన్ని ఎంచుకుని తామనుకున్న పనిని పూర్తి చేస్తున్నారు. విలువైన వస్తువులు, బంగారు ఆభరణాలు, నగదు పెద్ద మొత్తంలో ఇంటిలో పెట్టుకుని నిరక్ష్యంగా వ్యవహరస్తున్న కారణంగానే ఇలాంటి దొంగతనాలు జరుగుతున్నాయనే ఆరోపణలు పోలీసుల నుండి వినబడుతున్నాయి. ఇంటికి తాళంవేసి దూరప్రాంతాలకు వెళ్ళేవారు కనీసం స్థానిక పోలీసు స్టేషన్‌లో సమాచారం ఇస్తే గస్తీ పోలీసులు ఆ ఇంటిపై ఓ కన్నేసి ఉంచుతారు. ఎక్కువ మంది ఈ విషయంలో నిరక్ష్యంగా వ్యవహరిస్తుంటారని బంజారాహిల్స్‌కు చెందిన ఓ కానిస్టేబుల్ వ్యాఖ్యానించారు. సహజంగా ఎండాకాలంలో దొంగతనాలు ఎక్కువగా జరుగుతుంటాయని పోలీసులు రాత్రి సమయాలలో గస్తీ పెంచుతారు. కానీ కీకరారణ్యం లాంటి ఈ ప్రాంతాలలో పగలే మనుషులు ఎవరూ కనపడరు. కొన్ని ఇండ్లకు దారులు ఎటెన్నాయో కూడా అర్థంకాదు.

కానీ దొంగల కు మాత్రం ఈజీగా ఆ ఇంటిలోకి ఎలా వెళ్ళాలో తెలిసిపోతుంది. దీనికి కారణం ఆయా ఇళ్లలో గతంలో పనిచే సి మానేసిన వారు సమాచారం ఇవ్వ డం వల్లనే దొంగలు ఈజీగా సొత్తు ఉన్న చోటుకు వెళ్ళి దర్జాగా దోచుకు వెళుతున్నారని ఫిలింనగర్ వాసి ఒకరు తెలిపారు. పోలీసులు గస్తీలు ముమ్మరం చేయాలని, ముఖ్యంగా సంపన్నులు ఎక్కువగా నివశించే ఆయా ప్రాంతాల పట్ల ప్రత్యేక దృష్టి కేటాయించాలని స్థానికులు కోరుతున్నారు. విశేషమే మి టంటే దొంగతనాలు జరిగిన ప్రదేశాలు గమనిస్తే అంతా రిచ్ పీపుల్ నివాసాలు ఉండే ప్రదేశాలే..ఇళ్ళతో పాటు చుట్టుపక్కల కూడా సీసీ కెమరాలు ఉన్నాయి.

కానీ వీటన్నింటిని దాటుకు ని దర్జాగా లోపలికి చొరబడి దొంగలు తమ పని కానిచ్చేస్తూ పోలీసులకు సవాల్ విసురుతున్నారు. దొంగతనాల విషయంలో నగర పోలీస్ కమీషనర్ సీవీ ఆనంద్ సీరియస్‌గా దృష్టి పెట్టాలని స్థానికి పోలీసులకు ఆదేశాలిచ్చినట్లు సమాచారం.

భవాని నగర్‌ను సందర్శించిన హైడ్రా బృందం

నార్సింగి, మార్చి 18 ప్రభాతవార్త : బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ పరిధిలోని భవాని నగర్‌లో మంగళవారం "హైడ్రా టీం" ప్రతినిధుల బృందం పర్యటించారు. భవాని నగర్‌లో జరుగుతున్న అక్రమాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ గతంలో స్థానికులు హైడ్రా కమీషనర్ కార్యాలయంకు వెళ్లి ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదుకు స్పందించిన హైడ్రా టీం ఇన్‌స్పెక్టర్ తిరుమలేష్ అండ్ సభ్యులు మంగళవారం బండ్లగూడలోని భవాని నగర్ కాలనీలో పర్యటించారు. కాలనీలో ఆక్రమణకు గురవుతున్న పార్కులు, దేవాలయం, వాటర్ ట్యాంక్ స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా హైడ్రా ఇన్‌స్పెక్టర్ తిరుమలేష్ మాట్లాడుతూ తాము పరిశీలించిన ఈ స్థలాల పరిరక్షణ ఇక నుంచి హైడ్రా బాధ్యత అని స్పష్టం చేశారు. ఈ స్థలాల విషయంలో కాలనీ వాసులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఇక్కడ భవిష్యత్తులో ఎలాంటి అభివృద్ధి పనులు చేయాలన్నా, కాలనీ ప్రజల అభిప్రాయాల అభిప్రాయం మేరకే

బండ్లగూడ కార్పోరేషన్ భవాని నగర్‌లో పర్యటించిన హైడ్రా టీం సభ్యుల దృశ్యం

జరుగుతుందన్నారు. తాము పరిశీలించిన స్థలాల హద్దులు, స్థితి గతులను తెలుసుకున్నామని, ఈ స్థలాలను పరిరక్షించేందుకు హైడ్రా ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. హైడ్రా అధికారుల స్పందన పట్ల భవానీ కాలనీ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో భవానీ కాలనీ ప్రజలు అశోక్, శ్రీనివాస్, మహేష్, పరిమల, రవి, నాగేశ్వర్‌రెడ్డి, రాజశేఖరరెడ్డి, మనోజ్, వినోద్ పాల్గొన్నారు.

ఓయూ హాస్టల్లో కూలిన పైకప్పు

-రోడ్డుపై బైటాయించిన విద్యార్థులు

రోడ్డుపై ఆందోళన వ్యక్తం చేస్తున్న విద్యార్థులు

తార్నాక, మార్చి 18 ప్రభాతవార్త : ఉస్మానియా యూనివర్సిటీ టెక్నాలజీ హాస్టల్లో వాషిరూంలో మంగళవారం పైకప్పు కూలడంతో ఒక విద్యార్థికి స్వల్ప గాయాలయ్యాయి. దీంతో అధికారుల తీరుపై ఘటనపై ఆందోళన చెందిన విద్యార్థులు ప్రధాన రహదారిపై రాస్తారోకోకు దిగారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు భారీగా బలగాలని మోహరించి ప్రధాన రహదారిని మూసివేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ పైకప్పు పెచ్చులు ఊడిపడడం తమకు సాధారణంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎవరి తలపైనైనా ఆ పెచ్చులు పడితే అప్పుడు పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. దీనిపై ఇప్పటికే ఎన్నోసార్లు అధికారులకు విన్నవించుకున్న ఫలితం లేకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. హాస్టల్లో ఉండాలన్నా, బాత్రూం కి వెళ్లాలన్న భయపడాల్సి వస్తోందని వాపోయారు. ఇప్పటికైనా తమ హాస్టల్ ని మూసివేసి వేరే దగ్గర తమకు హాస్టల్ సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే నిర్మాణం పూర్తయి, ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న హాస్టల్లో తమకు గదులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. కళాశాల అధికారులు విద్యార్థుల వద్దకు వచ్చి చర్చలు జరిపిన ఫలితం లేకపోయింది. తమకు నూతన హ

ప్రజా సమస్యలు పరిష్కారానికి కృషి: కార్పొరేటర్

కాలనీ వాసులుతో కార్పొరేటర్

అల్వాల్, మార్చి 18 ప్రభాతవార్త: ప్రజా సమస్యలను ప్రణాళికాబద్ధంగా పరిష్కరిస్తున్నామని అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం డివిజన్ పరిధిలోని వాసవి కాలనీలో డ్రైనేజీ వ్యవస్థకు సంబంధించి సమస్యలను కాలనీ వాసులు కార్పొరేటర్ దృష్టికి తెచ్చారు. డ్రైనేజీ పునరుద్ధరణకు సంబంధించిన విషయాన్ని పరిశీలించాలని అధికారులను ఆమె కోరారు. అతి త్వరలోనే సమస్యకు శాస్వత పరిష్కారం జరుగుతుందని శాంతి శ్రీనివాస్ రెడ్డి కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ కృష్ణమాచారి, శేఖర్, ఇమ్రాన్ బిఆర్ఎస్ నేతలు ప్రేమ్‌కుమార్, అరుణ్, సాజిద్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

డంపింగ్ యార్డ్‌ను తరలించండి

-మంత్రి పొంగులేటికి ఎమ్మెల్యే వినతి పత్రం

మంత్రికి వినతి పత్రం ఇస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

అల్వాల్, మార్చి 18 ప్రభాతవార్త: ప్రజారోగ్యం దృష్ట్యా మచ్చబొల్లారం డంపింగ్ యార్డ్‌ను తక్షణం తరలించాలని కోరుతూ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి వినతి పత్రం అందించారు. ఇటీవల కొంత కాలంగా ప్రజా ఆందోళనను సైతం ఎమ్మెల్యే మంత్రి దృష్టికి తెచ్చారు. హిందూ స్మశాన వాటికి కోసం దాత ఇచ్చిన స్థలాన్ని రాంకీ నిబంధనలకు విరుద్ధంగా ఉపయోగిస్తోందన్నారు. ట్రాన్స్‌సిస్ట్ పాయింట్ కాస్తా డంపింగ్ యార్డ్‌గా మార్చిందని తెలిపారు. మంత్రి సానుకూలంగా స్పందిం చారని ప్రజలకు మంచి జరగాలని కోరుకుంటున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.

నియోజకవర్గం అభివృద్ధికి అధిక నిధులు మంజూరు చేయండి : జగదీశ్వర్‌గౌడ్

శేరిలింగంపల్లి,మార్చి 18 ప్రభాతవార్త

జోనల్ కమిషనర్‌ను కలిసి వినతిపత్రాన్ని అందించిన జగదీశ్వర్‌గౌడ్

శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలోని కాలనీల అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసి వాటిని ప్రగతిపథం లో నడిపించేందుకు అధికారులు చొరవచూపాలని శేరిలింగంపల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, హైదరాబాద్ స్టాడింగ్ కమిటీ సభ్యులు వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు. శేరిలింగంపల్లి నియోజక వర్గంలోని పలు డివిజన్లలో అభివృద్ధి పనుల కోసం నిధులు మంజూరు చేయాలని కోరుతూ జీహెచ్ఎంసీ వెస్ట్‌జోన్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డిని జోనల్ కార్యాలయంలో కలిసి పలు అంశాలపై చర్చించి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా జగదీశ్వర్‌గౌడ్ మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవం త్‌రెడ్డి దిశానిర్దేశంలో, ఇంచార్జి మంత్రి దుద్దిల్ల శ్రీధర్‌బాబు నేతృత్వంలో శేరిలింగంపల్లి నియోజక వర్గం అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. శేరిలింగంపల్లి ప్రజలకు అండు బాటులో ఉంటూ ప్రతి సమస్య పరిష్కారానికి కృషిచేస్తున్నా మన్నారు. ముఖ్యంగా హఫీజ్‌పేట్,మాదాపూర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో సరైన లైట్లు లేకపోవడంతో పాదచారులు, వాహనదారులు రాత్రివేళల్లో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నా రని ఆయన అన్నారు. ముఖ్యంగా చాలా ప్రాంతాల్లో ప్రజలు కనెక్టింగ్ రోడ్లు నిర్మాణం చేపట్టి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఆయన జోనల్ కమిషనర్‌ను కోరినట్లు తెలిపారు.

మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు

ఇందిరానగర్‌లో ముస్లీం సోదరులకు ఇఫ్తార్ విందు ఇస్తున్న కార్పొరేటర్ నాగేందర్‌యాదవ్

శేరిలింగంపల్లి,మార్చి 18 ప్రభాతవార్త

పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాసదీక్షల్లో ఉండే ముస్లీం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీతయ, మత సామరస్యానికి ప్రతీకయని శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ అన్నారు. శేరిలింగంపల్లి డివిజన్‌లోని ఇందిరానగర్‌లోని మస్జీద్-ఈ-హాజా దిలవర్ షాబేగం మస్జీద్ వద్ద ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ముఖ్యఅతిధిగా కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ హాజరయ్యారు. సామూహిక నమాజ్ అనంతరం ఉపవాసదీక్ష చేపట్టిన ముస్లీం సోదరులకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్షను విరమింపజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ మాట్లాడుతూ.. ఇఫ్తార్ విందులో పాల్గొనటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. రంజాన్ మాస విశిష్టతను ఆయన కొనియాడారు. అన్ని మతాలు చెప్పేది ఒక్కటేసారమని, మనుషులంతా సోదరభావంతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో రహీం,షఫి, అజ్జు, సయ్యద్, నయిమ్,అష్టల్,ఖాసీం,మహ్మద్,సత్తార్, సలీలం, ఇక్బాల్, ఫరీద్,యూసుఫ్, నదీమ్,అహ్మద్,ఖలీల్, ముస్లీం సోదరులు పాల్గొన్నారు.

ఐసిఎఐ వైస్ ప్రెసిడెంట్ ప్రసన్నకుమార్‌కు సన్మానం

హైదరాబాద్, మార్చి 18,ప్రభాతవార్త: ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టెడ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన సి.ఏ ప్రసన్న కుమార్‌ని సంస్థ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. నాలుగేళ్లపాటు పదవి కాలంలో ఉండనుండే ప్రసన్నకుమార్ తన వృత్తి నైపుణ్యాల ద్వారా ఎంతోమందికి మార్గదర్శకంగా నిలిచాని కొనియాడారు. డిజిటల్ యుగంలో వస్తున్న మార్పుల ఆధారంగా తమ నైపుణ్యాలను పెంచుకునే విషయంపై చార్టెడ్ అకౌంటెంట్లు ఎప్పటికప్పుడు మార్పులను గమనించాలని ఈ సందర్భంగా జరిగిన చర్చలో పాల్గొన్న అకౌంటెంట్ ప్రముఖులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఏఐ, అవాపా జాతీయ అధ్యక్షులు, సి.ఏ బెల్లి శ్రీధర్, ఇతర ఆఫీస్ బేరర్స్ ,ఈసీ మెంబర్స్‌తో పాటు వైశ్య ప్రొఫెషనల్ అడ్వకేట్స్‌కి చెందిన ప్రముఖులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య నిర్వాహకులుగా సి.ఏ కోట అమృత్ కుమార్, సి.ఏ సాంబశివరావు, సి.ఏ ప్రణీత్, సి.ఏ గెల్లి నరేష్, గోనుగుంట మురళి వ్యవహరించారు.

బెట్టింగ్ యాప్స్ విచారణ వేగవంతం

-ఈ భాగోతంలో ఓ కానిస్టేబుల్ కూడా ఉండడంతో నివ్వెరపోతున్న జనం..

పంజగుట్ట, మార్చి 18 (ప్రభాతవార్త): బెట్టింగ్ యాప్స్ విషయం ఇపుడు నగరంలోనే కాక రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారింది. బెట్టింగ్ యాప్స్ నిర్వహిస్తున్న వారు సెలబ్రెటీలు కావడంతో విషయం మరింత రచ్చకెక్కింది. వైసీపీ అధికార ప్రతినిధి శ్యామలతో పాటు మరో పది మంది ప్రముఖ యూట్యూబర్‌లు ఈ కేసులో ఇప్పటికే నోటీసులు అందుకున్నారు. ఓ సిటిజన్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా వీరిపై కేసులు నమోదు చేసినట్లు పశ్చిమ మండలం డీసీపీ విజయ్‌కుమార్ ఇప్పటికే ప్రకటించారు. వీరు సమాజంలో యువత పెడదోవ పట్టే విధంగా తమ ఛానళ్లలో ప్రసారం చేయడమే కాకుండా యధేచ్ఛగా ప్రకటనలు చేయడం కూడా వీరికి ఇపుడు ఆశనిపాతంగా మారిందని చెప్పవచ్చు. డబ్బులు కోసం ఏమైనా చేయవచ్చనే విషయం వీరి ద్వరా రూఢీ అయిందని సామాన్య జనం వీరి చర్యలను తప్పుపడుతున్నారు. ఇంతకాలం వీరు చెప్పే మాటలను గుడ్డిగా నమ్మిన వారు ఇపుడు వారి పట్ల ఏహ్యభావం ప్రదర్శిస్తున్నారు. వీరే కాక ఓ కానిస్టేబుల్ కూడా ఇదే కోవలో పడి ఇపుడు సస్పెన్షన్‌కు గురయ్యాడు. ఇతనిపై కూడా పంజగుట్ట పోలీసులు కేసు నమోదు చేశారు. పూర్తి స్థాయిలో విచారణ జరుపుతున్నామని డీసీపీ చెప్పడంతో ఇంకా ఎంతమంది ఈ ఊబిలో ఉన్నారో నని నగర వాసులు చర్చించుకుంటున్నారు. పూర్తిస్థాయి విచారణ జరిగితే మరికొంతమంది బయటపడే అవకాశం కూడా ఉందనే వాదనలు వినబడుతున్నాయి. ఏది ఏమైనా పోలీసులు మాత్రం ఈ విషయంలో పూర్తిస్థాయిలో దర్యాప్తు జరపాలనే కృతనిశ్చయంతో ఉన్నారనే విషయం స్పష్టమవుతోంది. బెట్టింగ్ యాప్స్ విషయంలో నోటీసులు అందుకున్న వారు ఇప్పటికే తమను ఈ కేసునుండి బయటపడేయాలని ప్రభుత్వంలో కీలక నేతను ఆశ్రయించినట్లు సమాచారం. అయితే ఇలాంటి కేసులు విషయంలో తాను దూరంగా ఉంటానని ఆయన చెప్పినట్లు విశ్వసనీయ సమాచారం. అసలే నగర పోలీసు కమీషనర్, పశ్చిమ మండలం డీసీపీలు రూల్ ప్రకారం న్యాయం ఎటు ఉంటే అటు ఉంటారనే పేరుంది..వారిని దాటుకుని కేసుల నుండి బయట పడడం వీరి వల్ల కాదని, తప్పనిసరిగా చేసిన తప్పుకు వీరు శిక్ష అనుభవిస్తారని పంజగుట్టకు చెందిన ఓ కానిస్టేబుల్ వ్యాఖ్యానించారు.

మ్యానిఫెస్టోలో గౌడ్‌లకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

-జనగామ జిల్లాకు సర్వాయి పాపన్న పేరు పెట్టాలి

-మోకుదెబ్బ జాతీయ అధ్యక్షులు అమరవేణి నర్సాగౌడ్

హైదరాబాద్, మార్చి 18,ప్రభాతవార్త: గత అసెంబ్లీ ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల మెనిఫెస్టోలో జనగామ జిల్లాకు పాపన్న గౌడ్ పేరును పెడతామని, ట్యాంక్ బండ్ పై పాపన్న విగ్రహం, గీత కార్మిక బీమాను 10 లక్షలు, ఖిలశాపూర్ లోని పాపన్న గౌడ్ కోటలను అభివృద్ధి చేస్తామని, కల్లు గీత వృత్తిపై కల్తీ పేరిట దాడులు లేకుండా చేసి గీత వృత్తి ని అభివృద్ధి చేస్తామని ఇచ్చిన హామీలను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని మోకుదెబ్బ జాతీయ అధ్యక్షులు గౌడ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు అమరవేణి నర్సాగౌడ్ డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం నగరంలోని కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అధికారంలోనికి వచ్చి యాడాది గడిచినా అమలు చేయకపోవడం సరైంది కాదన్నారు. దీనిపై మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ చొరవ తీసుకుని ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీ నెరవేర్చాలన్నారు. అలాగే కొకపేటలో గౌడ భవనానికి పనులను వెంటనే ప్రారంభించాలన్నారు. అలాగే పెండింగ్ బీమాలకు నిధులు కేటాయించి పంపిణీ చేయాలన్నారు. కల్లు గీత కార్పొరేషన్ కు చైర్మన్ తో పాటు పూర్తి కమిటీని ఎన్నుకొని 5, వేల కోట్ల రూపాయలు కేటాయించి కల్లు గీత వృత్తిని అభివృద్ధి చేయాలని,

సమావేశంలో మాట్లాడుతున్న నర్సాగౌడ్, సిద్ధిరాములుగౌడ్ తదితరులు

నీర ప్రాజెక్టు ను అన్ని జిల్లాలకు విస్తరించాలని లేకుంటే మోకుదెబ్బ రాష్ట్ర కమిటీ, తెలంగాణ గౌడ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా దశల వారి ఆందోళనలు చేయడం జరుగుతుందన్నారు. ఈరోజు హైదరాబాద్ లోని రాష్ట్ర కార్యాలయంలో మోకుదెబ్బ రాష్ట్ర కమిటీ సమావేశం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముత్యం నర్సింలు గౌడ్ అధ్యక్షతన జరిగింది. ఈకార్యక్రమంలో జాతీయ సెక్రెటరీ జనరల్ రాగుల సిద్ధిరాములు గౌడ్, జాతీయ ప్రధాన కార్యదర్శి కొండాపురం బాలరాజ్ గౌడ్, జాతీయ కోశాధికారి తిజు బాలేషం గౌడ్, జాతీయ అధికార ప్రతినిధి హైకోర్ట్ సీనియర్ న్యాయవాది బాలసాని సురేష్ గౌడ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆనంతుల రమేష్ గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగుల కిరణ్ కుమార్ గౌడ్, రాష్ట్ర నాయకులు పచ్చిమడ్ల స్వామి గౌడ్, కొండగోని రవీందర్ గౌడ్, బండి నాగేశ్వర్ రావు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

స్పోర్ట్స్ జర్నలిస్ట్‌లకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

హైదరాబాద్, మార్చి 18,ప్రభాతవార్త: క్రీడా పాత్రికేయులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరుతూ తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ (శాట్) చైర్మెన్ కే. శివసేనా రెడ్డికి స్పోర్ట్స్ జర్నలిస్ట్ అసోసియేషన్ తెలంగాణ (ఎస్‌జేఏటీ) ప్రతినిధులు మంగళవారం ఎల్బీ స్టేడియం లోని కార్యాలయంలో ఆయనకు వినతి పత్రం అందించారు. తెలంగాణలో ప్రతిభావంతులైన క్రీడాకారులను వెలుగులోకి తీసుకురావటం, రాష్ట్ర స్పోర్ట్స్ ఎకోసిస్టమ్ అభివృద్ధికి పాటుపడుతూ, క్రీడాకారులకు ప్రభుత్వానికి వారధిగా పని చేయటంలో స్పోర్ట్స్ జర్నలిస్ట్‌లు, ఎస్‌జాట్ విశేష కృషి చేస్తున్నారు. ఏండ్లుగా క్రీడా పాత్రికేయులుగా సేవలందిస్తున్న జర్నలిస్ట్‌లను గుర్తించి, ప్రభుత్వం ఇళ్ల స్థలాలు కేటాయించాలని శివసేనా రెడ్డిని ఎస్‌జాట్ ప్రతినిధులు కోరారు. ఈ సందర్భంగా శివసేనా రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ క్రీడాభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవటంతో పాటు క్రీడా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావటంలో స్పోర్ట్స్ జర్నలిస్ట్‌ల పాత్ర విలువైందన్నారు. క్రీడా పాత్రికేయుల ఇళ్ల స్థలాల సమస్యను ముఖ్య

శివసేనారెడ్డికి వినతిపత్రం ఇస్తున్న ఎస్‌జాట్ ప్రతినిధులు

మంత్రి రేవంత్ రెడ్డికి దృష్టికి తీసుకెళ్లి, పరిష్కారానికి చొరవ తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్‌జాట్ అధ్యక్ష, కార్యదర్శులు ఆర్. కృష్ణారెడ్డి, శ్రీనివాస్ దాస్ మంతటి, ఉపాధ్యక్షుడు ఎస్ఎస్‌బి సంజయ్, సంయుక్త కార్యదర్శి సిహెచ్. రాజశేఖర్ సహా ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు సాయికిరణ్ రెడ్డి, సునీల్ గౌడ్, రానా ప్రతాప్, మహేశ్ గౌడ్, అనిల్ యాదవ్, ప్రేమ్ దాస్, పి. సాగర్ తదితరులు పాల్గొన్నారు.

మణికొండ ప్రభుత్వ పాఠశాలలో కన్నుల పండువగా వీడ్కోలు వేడుకలు

నార్సింగి, మార్చి 18 ప్రభాతవార్త : మణికొండ ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం "ఫేర్వెల్ పార్టీ" వేడుకలు కన్నుల పండవగా జరిగాయి. ఆద్యాంతం విద్యార్థులు చేసిన సంగీత, సాంస్కృతిక నృత్యాలు, నాటికలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. పదేళ్ల పాటు ఈ పాఠశాలలో విద్యనభ్యసించామని, ఇక్కడి నుంచి వెళ్లక తప్పడం లేదని, ఈ పాఠశాలతో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకొని విద్యార్థులు కన్నీళ్ల పర్యాంతమయ్యారు. తాము ఎక్కడున్నా... ఎంత ఉన్నత స్థాయికి చేరుకున్నా... మాకు అక్షర జ్ఞానంను ప్రసాదించిన ఈ దేవాలయం ఆధునీకరణకు మావంతు చేయూతనందిస్తామని పలువురు విద్యార్థులు ప్రకటించారు. అనేక మంది దాతలు, రాజకీయ నాయకులు మా పాఠశాలలో మౌళిక వసతులు, తరగతి గదులు, ల్యాబ్‌ల ఏర్పాటుకు చేయూతనందించారని, వారినే స్ఫూర్తిగా తీసుకొని మేమూ పెద్దయ్యాక ప్రభుత్వ బడుల బలోపేతానికి పాటు పడుతామని విద్యార్థులు పేర్కొన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన కళలు, నృత్యాలు, నాటికలను చూసిన రాజకీయ నాయకులంతా మగ్ధులయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత కొండకళ్ల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ మణికొండ ప్రభుత్వ పాఠశాలకు గత రెండు దశాబ్దాలుగా అన్ని రకాల చేయూతను అందిస్తున్నామన్నారు. స్థానిక సర్పంచ్‌గా,

మణికొండ ప్రభుత్వ పాఠశాల ఫేర్‌వెల్ పార్టీలో పాల్గొన్న రాజకీయ నాయకులు రామకృష్ణారెడ్డి తదితరులు.

ఎంపిటిసి, కౌన్సిలర్‌గా ప్రభుత్వ నిదులను వెచ్చించడంతో పాటు కార్పోరేట్ సంస్థలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో పెద్ద ఎత్తున నిధులు తీసుకు వచ్చి ప్రభుత్వ పాఠశాలను కార్పోరేట్ స్థాయికి చేర్చామన్నారు. అధ్యాపకులు సైతం అదనపు తరగతులు తీసుకొని పదో తరగతిలో ఉత్తీర్ణతా శాతంను పెంచుతున్నారన్నారు. ఈ సంవత్సరం వందశాతం ఉత్తీర్ణత సాధించాలన్న కసితో, అధ్యాపకులు అనేక కష్టాలు పడ్డారన్నారు. విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు నరేందర్‌రెడ్డి, నరేష్, నాయకులు బుద్దోలు శ్రీరాములు, రవికాంత్‌రెడ్డి, ఏర్పుల కుమార్, రాజేష్, గంగాధర్, ఆనంద్‌రావ్, పాఠశాల అధ్యాపక గణం, విద్యార్థులు పాల్గొన్నారు.

సిఎంకు కృతజ్ఞతలు తెలిపిన గౌడ సంఘం నాయకులు

హైదరాబాద్, మార్చి 18, ప్రభాతవార్త

బీసీలకు 42శాతం రిజర్వేషన్లకై చట్టబద్ధత కల్పిస్తూ అసెంబ్లీలో తీర్మాణం చేసి కేంద్రానికి పంపిన సందర్భంగా మంగళవారం తెలంగాణ గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ చైర్మన్ బాలగౌని బాలరాజుగౌడ్, రాష్ట్ర కన్వీనర్ అయిలి వెంకన్న గౌడ్, వర్కింగ్ చైర్మన్ ఎలికట్టే విజయకుమార్ గౌడ్ల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రత్యేకంగా శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు. దేశవ్యాప్తంగా జనగణనలో కులగణన జరగాలని రాహుల్ గాంధీ నినాదం అని ఆయన ఆశయ సాధనకు అనుగుణంగా తెలంగాణలో కులగణన చేపట్టి 42శాతం స్థానిక సంస్థల తోపాటు ఉద్యోగ, ఉపాధిలో రిజర్వేషన్ అమలు చేస్తామని హామీ ఇవ్వడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణలో లక్షలాది మందితో రాహుల్గాంధీకి కృతజ్ఞతా సభను ఏర్పాటు చేయాలని బీసీ సంఘాలకు వారు పిలుపునిచ్చారు. 10ఏళ్లలో చేయలేని పనిని నేను ముఖ్యమంత్రిగా ఉన్న క్రమంలో బీసీ బిల్లు సర్వే జరిపించడం అదృష్టంగా భావిస్తున్నామని ముఖ్యమంత్రి చెప్పడం గర్వకారణం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరాగాంధీ నుంచి రాహుల్ గాంధీ వరకు నేడు

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని సన్మానిస్తున్న గౌడ కల్లుగీత సంఘాల నేతలు బాలగౌని బాలరాజుగౌడ్, చిత్రంలో అయిలి వెంకన్నగౌడ్, ఎలికట్టే విజయ్‌కుమార్‌గౌడ్ తదితరులు

కూడా బడుగు బలహీన వర్గాల పక్షంగా నిలుస్తుందని వారు అన్నారు. బీసీల కోసం, దళిత బహుజనులకోసం కాంగ్రెస్ పార్టీ ఏ సంక్షేమ పథకాలకైనా వెనకాడబోదని వారు అన్నారు. ముఖ్యమంత్రిని కలిసినవారిలో సీనియర్ ఐఏఎస్ అధికారి చిరంజీవులు, బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్,నాయకులు బాలగౌని వెంకటేష్‌గౌడ్,తదితరులు ఉన్నారు.

42శాతం బిసి రిజర్వేషన్ల బిల్లు ఏకగ్రీవం హర్షణీయం : భరత్‌కుమార్

హైదరాబాద్, మార్చి 18,ప్రభాతవార్త: బీసీలకు 42 రిజర్వేషన్ బిల్లు ఏకగ్రీవం కావడం హర్షణీయమని తెలంగాణ బీసీ సంఘం అధ్యక్షులు గవ్వల భరత్ కుమార్ అన్నారు. ఈమేరకు మంగళవారం బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపి శాలువా పూలబొకేతో సత్కరించారు. ఈసందర్భంగా అధ్యక్షుడు భరత్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ లో ఉన్న బీసీ జాతికి ఇది చారిత్రాత్మకమైన రోజు అని బీసీలకు 42 రిజర్వేషన్లు విద్యా ఉద్యోగాలలో రావడం శుభపరిణామం అన్నారు. గత ఐదు శతాబ్దాలుగా ఆర్ కృష్ణయ్య నేతృత్వంలో బీసీ హక్కుల కోసం చేస్తున్న రాజీలేని పోరాట ఫలితంగానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు బిల్లు ఏకగ్రీవం అయిందన్నారు. ఇదే స్ఫూర్తితో 42 శాతం రిజర్వేషన్లకు పార్లమెంటులో చట్టబద్ధత వచ్చేంతవరకు ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. అలాగే అన్ని సంఘాలు, రాజకీయ పార్టీలో ఉన్న బీసీలందరూ ఏకతాటిపైకి వచ్చి బీసీ హక్కుల సాధనకు రాజీలేని పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ బీసీ సంఘం అనునిత్యం తెలంగాణ యువత, నిరుద్యోగులు, విద్యార్థులు, మహిళలు, రైతన్నల పక్షాన రాజీలేని పోరాటం చేస్తుందని తెలిపారు. బీసీల

పొన్నం ప్రభాకర్‌ను సన్మానిస్తున్న భరత్‌కుమార్, రాజ్‌కుమార్, వినయ్ తదితరులు

చిరకాల కోరిక పార్లమెంటులో బీసీ బిల్లు కోసం ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఓబిసి డిమాండ్లు సాధించే వరకు అలుపెరగని పోరాటం చేస్తామని చట్టసభలలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు వచ్చినప్పుడు మాత్రమే బీసీలకు నిజమైన స్వాతంత్రం వచ్చినట్లు అని భరత్ కుమార్ పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో నియోజకవర్గాల పునర్విభజన, జాతీయ స్థాయిలో కులగరణ జరగనున్న నేపథ్యంలో చట్టసభలలో బిసి బిల్లు కోసం గల్లీ నుంచి ఢిల్లీ వరకు ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఆ దిశగా అన్ని సంఘాలను కలుపుకొని ఉద్యమ కార్యచరణ రూపొందించుకుంటుటామన్నారు. ఈ కార్యక్రమంలో బిసినేతలు రాజ్ కుమార్, వినయ్, సత్యనారాయణ పాల్గొన్నారు.

మేధాశక్తిని వెలికి తీసేందుకే టాలెంట్ టెస్ట్‌లు

సమావేశంలో పాల్గొన్న జయసింహ, శ్రీనివాస్ తదితరులు

సైఫాబాద్, మార్చి 18 ప్రభాతవార్త: విద్యార్థులలో దాగిఉన్న మేధాశక్తిని వెలికి తీయడానికి ఇలాంటి టాలెంట్ టెస్ట్‌లు ఎంతగానో ఉపయోగపడతాయని స్క్వాడ్రన్ లీడర్, నేషనల్ మెమరీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఛైర్మన్ జయసింహ చెప్పారు. మంగళవారం రవీంద్రభారతిలో జరిగిన క్వెస్ట్ టాలెంట్ సెర్చ్ ఒలింపియాడ్ అవార్డుల ప్రదానోత్సవంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు. సెర్చ్ ఒలింపియాడ్ ఛైర్మన్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ టాలెంట్ టెస్ట్‌లు విద్యార్థుల భవిష్యత్తుకు పునాదిలాంటిదన్నారు. మాథ్య, సైన్స్, ఇంగ్లీషు, జనరల్ నాలెడ్జ్‌ల్లో క్వెస్ట్ టాలెంట్ ఒలింపియాడ్ తరుచు పోటీలను నిర్వహిస్తున్నదని, ఇది 9 వసారి విజేతలకు సర్టిఫికేట్లు, బహుమతులు జారీ చేయడమన్నారు. ఈ టాలెంట్ పోటీలలో తెలుగు రాష్ట్రాలకు చెందిన 4 వేల మంది విద్యార్థులు పాల్గొనగా 102 మంది విజేతలుగా నిలిచారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిపి రాందేవ్ తేజావత్, సరరసవ్రతి ఉపాసకులు దైవజ్ఞశర్మ తదితరులు పాల్గొన్నారు.

బిసిలకు బడ్జెట్‌లో 20 వేల కోట్ల నిధులు కేటాయించాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఆళ్ల రామకృష్ణ

సైఫాబాద్, మార్చి 18 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో బిసిలకు 31వేల కోట్లు నిధులు కేటాయించాలని జాతీయ ఓబిసి మేధావుల ఫోరం అధ్యక్షుడు విశ్రాంత చీఫ్ ఇంజనీర్ ఆళ్ల రామకృష్ణ కోరారు. గత ఏడాది బడ్జెట్‌లో తక్కువగా నిధులు కేటాయించిన నేపథ్యంలో ఇందుకుగాను 11 వేలకోట్లు, ఈ ఏడాది 20 వేల కోట్లు, మొత్తం 31 వేల కేటాయించాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం బిసిలకు స్థానిక సంస్థల్లో 42 శాతం, విద్యా, ఉద్యోగ రంగాలలో 42 శాతం రిజరేవషన్‌లు కల్పిస్తూ అసెంబ్లీలో బిల్లు అమోదించడంపై హర్షం వ్యక్తం చేశారు. అన్ని రాజకీయ పార్టీలు కేంద్ర ప్రభుత్వంపై వత్తిడీ తీసుకువచ్చి బిసిలకు అన్ని రంగాలలో 42 శాతం రిజర్వేషన్‌లను సాధించడానికి కృషి చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో తూర్పు కాపు సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

రూపసజ్జ రూపాలంకరణ కార్యశాల

రూప సజ్జ" రూపాలంకరణ కార్యశాల పోస్టర్ ను ఆవిష్కరిస్తున్న జి. వసుంధర, డాక్టర్. సుమిత్ర వేలూరి, బి. సుదర్శన్ తదితరులు.

చిక్కడపల్లి, మార్చి 18 ప్రభాతవార్త: ప్రముఖ సాంస్కృతిక సంస్థ నవ్య నాటక సమితి ఆధ్వర్యములో "రూప సజ్జ" రూపాలంకరణ కార్యశాలను ఈనెల 22 మరియు 23 తేదీలలో సుల్తాన్ బజార్ లోని శ్రీ కృష్ణదేవరాయ తెలుగు భాషా నిలయంలో నిర్వహించనున్నట్లు సంస్థ అధ్యక్షుడు వేమరాజు విజయ

కంటోన్మెంట్ అభివృద్ధికి నిరంతర కృషి : ఎమ్మెల్యే శ్రీగణేష్

4వ వార్డు హరిజన బస్తీలో భూగర్భ డ్రైనేజీ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్, బోర్డు మెంబర్ బానుక నర్మద తదితరులు

కంటోన్మెంట్,మార్చి 18 ప్రభాతవార్త: కంటోన్మెంట్ నియోజకవర్గంలోని వివిధ బస్తీల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ తెలిపారు. మంగళవారం 4వ వార్డులోని హరిజన బస్తీలో 15.30 లక్షల వ్యయంతో ఏర్పాటు చేయనున్న భూగర్భ డ్రైనేజీ పనులను కంటోన్మెంట్ నామినేటెడ్ మెంబర్ బానుక నర్మద మల్లి కార్జున్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. కంటోన్మెంట్ నియోజకవర్గంతో పాటు తెలంగాణ రాష్ట్రాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలన్నదే సిఎం రేవంత్ రెడ్డి సంకల్పమన్నారు. కంటోన్మెంట్‌లోని 8 వార్డులలో సరిపడు మంచినీటిని అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్నప్పటికి బోర్డు పరిధిలో సరిపడు రిజర్వాయర్లు, ఓవర్ హెడ్ ట్యాంక్‌లు లేక పోవడం వల్ల నీటి సామర్థ్యం నిల్వ చేసుకోకపోవడంతో కొన్ని ఇబ్బందులు ఎదురౌతున్నాయన్నారు. వేసవిలో ఇటువంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని జలమండలి ఎండి అశోక్ రెడ్డితో ఫోన్‌లో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో హరిజన బస్తీ నాయకులు గంగారామ్, సాయికుమార్, అరవిందర్, నవీన్,ప్రసాద్, పెరుమాల్, కాంగ్రెస్ నాయకులు భాస్కర్, రాంమోహన్, శ్రీరామ్, సురవి శ్యాంసుందర్ రెడ్డి,బిజెపి నాయకులు విజయానంద్, నాగభూషణ్ రెడ్డి,టోపీ శంకర్, బానుక మల్లికార్జున్,పిట్ల నాగేశ్, పాల్గొన్నారు.

యలమూరి పెంచల్‌రెడ్డి విగ్రహానికి నివాళి

కుత్బుల్లాపూర్, మార్చి 18 ప్రభాతవార్త

పేద ప్రజల గూడుకోసం సాహసోపేతమైన నిర్ణయాన్ని తీసుకుని తనప్రాణాలను అర్పించిన భగత్‌సింగ్‌నగర్ వ్యవస్థాపకులు యలమూరి సెంచల్‌రెడ్డి చిరస్మరనీయులని కుత్బుల్లాపూర్ మున్సిపల్ మాజీవైస్ చైర్మెన్ టి.లక్ష్మారెడ్డి అన్నారు. భగత్‌సింగ్‌నగర్ వ్యవస్థాపకులు స్వర్గీయ యలమూరి పెంచల్‌రెడ్డి 28వ వర్ధంతిని పురస్కరించుకుని భగత్‌సింగ్‌నగర్‌లో ఆయన విగ్రహానికి పూలమాలలువేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా బస్తీ సంక్షేమసంఘ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో దళిత చైతన్యకళామండలి అధ్యక్షులు నిషానీ చెందర్, స్వర్గీయ పెంచల్‌రెడ్డి సోదరులు వై.నర్సింహ్మారెడ్డి, కుమారులు జనార్ధన్‌రెడ్డి, కూతరు రమాదేవిరెడ్డిలతోపాటు బస్తీ సంక్షేమ సంఘప్రతినిధులు, బస్తీ ప్రజలు భారీఎత్తునపాల్గొన్నారు ఈసందర్భంగా టి.లక్ష్మారెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలకు గూడు కల్పించేందుకు తనప్రాణాలనే త్యాగం చేసిన మహనీయులు పెంచల్‌రెడ్డి అనికొనియాడారు. సమావేశంలో భగత్‌సింగ్‌నగర్ సంక్షేమసంఘ ప్రధాన కార్యదర్శి సత్యం,అంబేద్కర్ సంఘ అధ్యక్షులు జెల్లా వెంకటేశ్, నాయకులు డేగల కృష్ణమూర్తి, మజ్జారి శ్రీనివాస్, బాస్కర్‌రావు, ఎ.రాజిరెడ్డి, బాస్కర్‌రావు, ప్రేమ్‌కుమార్, జి.సత్తిరెడ్డి పాల్గొన్నారు. దళితచైతన్య కళామండలి అధ్యక్షులు నిషానీచెందర్ నేతృత్వంలో స్వర్గీయ పెంచల్‌రెడ్డి స్మృతులను గుర్తుచేస్తు పలుపాటలుపాడి ఆలరించారు.

కొత్త ఓటర్‌గా నమోదు చేసుకోవాలి

- బేగంపేట డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య

రాజకీయ పార్టీల సమావేశంలో మాట్లాడుతున్న డిప్యూటీ కమీషనర్ వి.సమ్మయ్య.

బేగంపేట మార్చి 18,ప్రభాతవార్త

బేగంపేట సర్కిల్ పరిధిలో మంగళవారం సనత్‌నగర్ నియోజకవర్గం రాజకీయ పార్టీనేతలతో డిప్యూటీ కమీషనర్ వి.సమ్మయ్య సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఓటరు జాబితా గురించి వివరించారు. కొత్తగా ఓటర్ నమోదు కోసం ఫామ్ 6 అప్లై చేసుకోవాలన్నారు.ఏదైనా కరెక్షన్ ఉంటే ఫామ్ 8,అడ్రసు మార్పు కోసం 8ఏఅప్లై చేసుకోవాలని తెలియజేసారు.ఈ సమావేశంలో సనత్‌నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి డా.కోట నీలిమ.మోండా డివిజన్ కార్పోరేటర్ కొంతం దీపిక,బాలాజీ యాదవ్,సనత్‌నగర్ నియోజకవర్గం ఏ బ్లాకు అధ్యక్షులు త్రికాల మనోజ్‌కుమార్,సనత్‌నగర్ నియోజకవర్గం బేగంపేట డివిజన్ సీనియర్ నాయకులు విశాల్ సుధామ్,చీరె సత్యనారాయణ ,లక్ష్మీపతి ,గంటా సుధీర్,శివకుమార్ లాల్ ,రమేష్‌బాబు ,పాండుగౌడ్, నారయణ,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

జీహెచ్ఎంసీ చైన్‌మెన్ అవినీతిపై ప్రజావాణీలో ఫిర్యాదు

బేగంపేట మార్చి 18,ప్రభాతవార్త

జీహెచ్ఎంసీ పరిధిలో ఉన్న సర్కిళ్లలో విధులు నిర్వర్తిస్తున్న చైన్‌మెన్ (మున్సీ)ల అవినీతి మితిమీరిపోతుందని,దళిత చైతన్య సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు ముప్పిడి నవీన్‌కుమార్ మాదిగ అన్నారు.ఈ మేరకు సోమవారం ప్రజావాణీలో చైన్ మెన్‌లను ప్రస్తుతం విధులు నిర్వర్తిస్తున్న ప్రాంతాల నుంచి స్థాన చలనం కల్పించాలని లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసారు.ముఖ్యంగా జీహెచ్ఎంసీ పరిధిలోని సర్కిళ్లతో పాటు సికింద్రాబాద్,బేగంపేట సర్కిళ్ల పరిధిలో ఎక్కడ చూసినా అక్రమ నిర్మాణాలు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయని వాటికి కారణం టౌన్‌ప్లానింగ్ సెక్షన్‌లో విధులు నిర్వహించే లైన్‌మెన్ (మున్సీ)లేనని,ఆరోపించారు.క్షేత్ర స్థాయిలో ఎక్కడెక్కడ భవన నిర్మాణాలు జరుగుతున్నోయో పరిశీలించి వాటిని ఉన్నతాధికారుల దృష్టికి తీసికెళ్లే బాధ్యత వారిపై ఉంటుందన్నారు.కానీ వారు నిర్మాణ దారులతో లోపాయకారి ఒప్పందం చేసుకొని ధనార్జనే ధ్యేయంగా సెక్షన్ ఆఫీసర్,ఏసీపీలకు తప్పుడు సమాచారం ఇస్తూ అక్రమ కట్టడాలకు అండగా నిలుస్తున్నారని పేర్కొన్నారు.వారికి నెల కు వచ్చే జీతం కంటే నాలుగు,ఐదు రెట్లు భవన నిర్మాణదారుల వద్ద వసూలు చేస్తున్నారని,చెప్పారు.గత కొద్ది సంవత్సరాలుగా ఒకే చోట విధులు నిర్వహిస్తూ సర్కిల్ మొత్తాన్ని వారి కనుసన్నల్లో ఉండేలా చూసుకుంటున్నారని,ఆరోపించారు.చైన్‌మెన్లు (మున్సీ)ల ఆదాయానికి మించిన ఆస్తులపై విచారణ కోరుతూ త్వరలో ఏసీబీకి ఫిర్యాదు కూడా చేయనున్నట్లు ముప్పిడి నవీన్‌కుమార్ మాదిగ ఫిర్యాదు చేసారు.

సుమన్ కాలనీలో డ్రైనేజీ సమస్య పరిష్కారానికి కృషి చేస్తా

కంటోన్మెంట్,మార్చి 18 ప్రభాతవార్త: కంటోన్మెంట్ 4వ వార్డు సుమన్ హౌజింగ్ కాలనీ ప్రధాన రోడ్డు మార్గంలో నిత్యం ఏరులై పారుతున్న డ్రైనేజీ సమస్యను పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకుంటానని బోర్డు మెంబర్ బానుక నర్మద మల్లికార్జున్ తెలిపారు. మంగళవారం సుమన్ కాలనీలో ఆమె పర్యటించి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. జిహెచ్ఎంసి, కంటోన్మెంట్ బోర్డు సరిహద్దుల్లో ఉండడంతో తమ కాలనీలో డ్రైనేజీ ఏరులై పారుతుందని స్థానికులు ఆమె దృష్టికి తెచ్చారు. బోర్డు అధికారులతో చర్చించి శాశ్వత మరమ్మత్తు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రతినిధులు డాక్టర్ పవన్, కుమార్,మహేశ్, సిరీష్, లక్ష్మణ్‌రావ్, బిజెపి నేతలు నాగభూషణ్ రెడ్డి,టోపీ శంకర్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

పాపయ్య కుంటను సందర్శించిన బిజెపి నాయకులు

నిజాంపేట్, మార్చి 18, ప్రభాతవార్త

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నిజాంపేటలోని పాపయ్య కుంట పరిసరాలలో కబ్జాదారులు కబ్జాకు ప్రయత్నిస్తున్నారని తెలిసి మంగళవారం నిజాంపేట బిజెపి అధ్యక్షులు బిక్షపతి యాదవ్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు పాపయ్య కుంట చెరువు పరిసర ప్రాంతాలను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా బిక్షపతి యాదవ్ మాట్లాడుతూ 2013కు పూర్వం దాదాపు 11 ఎకరాల పైచిలుక ఉన్న పాపయ్య కుంట చెరువు విస్తీర్ణం 2013 తర్వాత దాదాపు 8 ఎకరాల వరకు కుంచించుకుపోయిందని, 2025 వచ్చేసరికి పాపయ్య కుంట చెరువు విస్తీర్ణం 5 నుండి 6 ఎకరాలకు తగ్గిందని అన్నారు. అధికారులు, నాయకులు ఇప్పటికైనా పట్టించుకోకపోతే రాబోయే ఐదు సంవత్సరాల తర్వాత ఇక్కడ ఒక చెరువు ఉండేదట అని చెప్పుకోవాల్సి వస్తుందని అన్నారు. నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్‌లో దాదాపు చిన్న పెద్ద చెరువులు కలిపి దాదాపు 25 చెరువులు ఉంటాయని, ఈ చెరువులకు సంబంధించి ఫెన్సింగ్ వేసి కాపాడవలసిన ఇరిగేషన్, రెవెన్యూ, మున్సిపల్ కమిషనర్ ఎందుకు చెరువులను కాపాడడం లేదని ప్రశ్నించారు. 2024 సెప్టెంబర్‌లో పాపయ్య కుంట చెరువు చుట్టూ ఫెన్సింగ్ వేయడానికి దాదాపు 24 లక్షలు నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ జనరల్ ఫండ్స్ నుండి కేటాయించారని చెబుతున్న అధికారులు ఇప్పటివరకు చెరువు చుట్టూ ఫెన్సింగ్ అనేది వేయడం జరగలేదని అన్నారు. మరి ఆ 24 లక్షలు ఎవరి జేబుల్లోకి వెళ్లాయో ఇక్కడున్నటువంటి అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజలకు తెలియజేయాలని అన్నారు. రాత్రికి రాత్రి వివిధ బిల్డింగ్ మెటీరియల్ చెరువు పరిసర ప్రాంతాలలో వివిధ ట్రక్కు డాక్టర్ల ద్వారా

చెరువును పరిశీలిస్తున్న బిజెపి నాయకులు

తరలించి చదును చేస్తున్నారని అలాంటి వారిని గుర్తించి వారిపైన కేసులు వేసినప్పుడే చెరువులు కుంటలు ప్రభుత్వ భూములు ఆక్రమణ కాకుండా కాపాడగలుగుతామని అన్నారు. గతంలో ప్రజాప్రతినిధుల ఒత్తిడి ఉందని చెప్పినటువంటి స్థానిక రెవిన్యూ, మున్సిపల్ అధికారులు ఇప్పుడు పాలకమండలి కూడా లేదు కదా పూర్తి అధికారం ఇక్కడ ఉన్న అధికారుల చేతుల్లోనే ఉంది కదా మరి ఎందుకు సంబంధిత కబ్జాదారుల పైన కేసులు పెట్టడం లేదో వారికే తెలియాలని అన్నారు. ఇప్పటికైనా రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్ అధికారులు మేల్కొని చెరువు చుట్టూ ఫెన్సింగ్ వేయడమే కాకుండా వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేసి పాపాయకుంట చెరువును కబ్జాల గురి రాకుండా కాపాడాలని భారతీయ జనతా పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాస్ నాగరాజు, మీడియా సెల్ కన్వీనర్ సుమన్ రావు, జిల్లా ఓబీసీ మోర్చా కార్యదర్శి రవి యాదవ్, సీనియర్ నాయకులు శ్రీనివాస్ గుప్తా, సతీష్ కృష్ణ, పాండు, అంజి తదితరులు పాల్గొన్నారు.

ఏసిఎస్ నగర్ లబ్ధిదారులకు 2బిహెచ్‌కే కేటాయించాలి

కంటోన్మెంట్,మార్చి 18 ప్రభాతవార్త:

అడ్డగుట్ట డివిజన్‌లోని ఆజాద్ చంద్రశేఖర్ నగర్‌లో నివాసం ఉంటున్న స్థానిక లబ్ధిదారులకు ప్రభుత్వం ఇండ్ల పట్టాలు పంపిణీ చేసి 15 సంవత్సరాలు గడిచిన తమకు సొంత నివాసం లేదని బస్తీ నాయకులు పెండెం మనోహర్, వేణుగోపాల్, ఎం.కొండయ్య, డి.కోటేశ్వర్ రావ్, పరశరామ్, స్వరూప, నర్సింహ్మల ఆధ్వర్యంలో మంగళవారం మారేడ్‌పల్లి తహశీల్దార్ బీమయ్య గౌడ్‌కు వినతిపత్రం అందజేశారు. స్థానికంగా నివాసం ఉంటున్న 132 మంది లబ్ధిదారులకు గత 15 సంవత్సరాల క్రితం సోసియో ఎ కనామిక్ సర్వే జరిపి ప్రభుత్వం పిసీలు అందజేసిందని, బస్తీలో స్థలం లేక పోవడంతో డబుల్‌బెడ్ రూమ్ ఇండ్లు అలాట్ చేయలేదన్నారు. గ్రేటర్ శివారు ప్రాంతాల్లో ప్రభుత్వం నిర్మించిన 2 బిహెచ్‌కేలో ఫ్లాట్లను అలాట్ చేసి లబ్ధిదారులకు న్యాయం చేయాలని తహశీల్దార్ బీమయ్య గౌడ్ విజ్ఞప్తి చేశారు.

అన్ని రంగాలకు ప్రాధాన్యం

-నియోజకవర్గం కాంగ్రెస్ ఇంఛార్జి బోయ నరేష్



విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభించిన చాంద్రాయణగుట్ట నియోజకవర్గం కాంగ్రెస్ ఇంఛార్జి పార్టీ బోయ నరేష్,ఫలక్‌నుమా ఏడిఈ కె.రాజు

చార్మినార్,మార్చి 18 ప్రభాతవార్త : కాంగ్రెస్ ప్రభుత్వం విద్యుత్, వ్యవసాయం,విద్య,వైద్యతో పాటు అన్ని రంగాలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నదని చాంద్రాయణగుట్ట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి బోయ నరేష్ అన్నారు.చాంద్రాయణగుట్ట నియోజకవర్గం ఉప్పుగూడ శివాజీనగర్ ఫేస్ మూడులో మంగళవారం ఆయన ఫలక్‌నుమా ఏడిఈ కె.రాజుతో కలిసి 160 కెవి సామర్థ్యం గల విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా బోయ నరేష్ మాట్లాడుతూ స్థానిక ప్రజల ఫిర్యాదు మేరకు విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకెళ్లి ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ ఎనిమిది లక్షల రూపాయల నిధులు మంజూరు చేయించారని,వాంబే క్వార్టర్స్‌లో ఫార్మర్‌ను ఏర్పాటు చేయటం జరిగిందని తెలిపారు.100 కెవి ట్రాన్స్ ఫార్మర్‌ను 160 కెవి సామర్థ్యం గల ట్రాన్స్‌ఫార్మర్‌గా పెంచటం వల్ల పాతబస్తీ ప్రజలకు ఎంతో ఉపయోగం కలుగుతుందని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాలకు తగిన ప్రాధాన్యత ఇస్తున్నదని,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిరంతరం రాష్ట్రాభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఫలక్‌నుమా ఏడిఈ కె.రాజు,ఏఈ శివ కుమార్,ఫోర్‌మెన్,నరేష్ కుమార్ పాల్గొన్నారు.

మనోనిబ్బరంతో పరీక్షలు రాయాలి

-జీడిమెట్ల సర్కిల్ఇన్‌స్పెక్టర్ గడ్డంమల్లేశ్

జీడిమెట్ల మార్చి 18, ప్రభాతవార్త :

పదవ తరగతి విద్యార్థులు పరీక్షా కేంద్రాలతో ఆందోళనకు గురికాకుండా సకాలంలో కేంద్రాలకు చేరుకోవడంతోపాటు ఆత్మవిశ్వాసంతో పరీక్షలను రాయాలని జీడిమెట్ల సర్కిల్ఇన్‌స్పెక్టర్ గడ్డంమల్లేశ్ సూచించారు. వివేకానంద విద్యామందిర్ హైస్కూల్ విద్యార్థుల వీడ్కోలు సమావేశం పాఠశాల కరస్పాండెంట్ మండవ శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల భవిషత్ పాఠశాల తరగతిగడులలోనే నిర్ణయించడబడుతుందని దీనికి ఉపాధ్యాయులదే కీలకపాత్ర అని సూచించారు. పేదరిక నిర్మూళనకు విద్యాబ్యాసం ఎంతోకీలకపాత్ర పోశిస్తుందని భవిషత్‌పట్ల ఆత్మవిశ్వాసం తో ధైర్యంతో ముందుకు సాగటమేకా సాటివారికి ప్రేరణగా వుండాలని అన్నారు. పాఠశాల కరస్పాండెంట్ మండవ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ తమపాఠశాలలో నర్సరీ నుండి పదవతరగతి వరకు విద్యార్థులకు వివిధ క్రీడలు, సాంస్కృతిక, వైజ్ఞానిక కార్యక్రమాలను నిర్వహిస్తూ పోటీతత్వాన్ని పెంచేందుకు కృషిచేస్తున్నామన్నారు. పదవతరగతి విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో పరీక్షహాలులోకి వెళ్లి పాఠశాలలలో సూచించిన విధంగా పరీక్షలను రాసి విజయం సాధించాలని సూచించారు. సమావేశంలో పాఠశాల నిర్వాహకులు ఎం.సునిత, వైస్ ప్రిన్సిపల్ పి.లత పాల్గొన్నారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులు నిర్వహించిన వివిధ సాంస్కృతిక, వినోద కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.

నిమ్స్ కాంట్రాక్ట్ సెక్యూరిటీ గార్డులకు జీతాలు వెంటనే ఇవ్వాలి

పంజగుట్ట, మార్చి 18 (ప్రభాతవార్త):

పంజాగుట్ట నిమ్స్ హాస్పిటల్‌లో ఓపీడీఎస్ సెక్యూరిటీ సంస్థ కింద పనిచేస్తున్న కాంట్రాక్ట్ సెక్యూరిటీ గార్డులకు బకాయి ఉన్న 2025 జనవరి, ఫిబ్రవరి రెండునెలల జీతాలు వెంటనే ఇవ్వాలని, ఇతర సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం నుండి వర్క్ బాయ్ కాట్ చేసి నిమ్స్ హాస్పిటల్ వద్ద ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఓపీడీఎస్ కాంట్రాక్ట్ సంస్థ ఆపరేషన్ మేనేజర్ తో జరిగిన చర్చలలో బకాయి ఉన్న వేతనాలు వేస్తామని హామీ ఇచ్చారు. దానితో సెక్యూరిటీ గార్డులు తిరిగి విధుల్లోకి చేరారు.ఈ సందర్భంగా నిమ్స్ కాంట్రాక్ట్ సెక్యూరిటీ గార్డ్స్ యూనియన్ సిఐటియు అధ్యక్షులు ఎం. వెంకటేష్ మాట్లాడుతూ సెక్యూరిటీ గార్డులకు ప్రతినెల వేతనాలు చెల్లించడంలో కాంట్రాక్టర్, నిమ్స్ యాజమాన్యం నిరక్ష్యం వహిస్తున్నారని విమర్శించారు. చట్టం ప్రకారం ప్రతి నెల 7వ తేదీలోపు వేతనాలు చెల్లించాలని ఉన్న నిమ్స్ లో మాత్రం అమలు జరగడంలేదని అన్నారు. సెక్యూరిటీ గార్డులకు ప్రతినెల ఫే స్లిప్స్ జీతాలతో పాటు ఇవ్వాలని లేబర్ కమిషనర్ చెప్పినా కూడా పట్టించుకోవడంలేదని అన్నారు.సెక్యూరిటీ గార్డులతో డబుల్ డ్యూటీలు చేయించుకుని వేతనాలు సరిగా చెల్లించడం లేదని అన్నారు. నిమ్స్ యాజమాన్యం కాంట్రాక్టర్ ప్రతినెల 7వ తేదీ లోపు వేతనాలు చెల్లించకపోతే ఆందోళన పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

కళలు సంస్కృతికి నిలయం భారత్ ఆర్ట్స్

- రాష్ట్ర వైశ్య కార్పొరేషన్ చైర్‌పర్సన్ కల్వ సుజాత

రవీంద్రభారతి, మార్చి 18 ప్రభాతవార్త : భారతీయ కళలు, సంస్కృతి, సంప్రదాయాలకు నిలయంగా విరాజిల్లుతూ జాతీయస్థాయిలో అన్ని రాష్ట్రాలతో ఆయా ప్రదర్శనలతో ప్రోత్సహిస్తూ విశ్వవ్యాప్తం చేస్తున్నది భారత్ ఆర్ట్స్ అకాడమీ అని తెలంగాణ రాష్ట్ర వైశ్య కార్పొరేషన్ చైర్‌పర్సన్, టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి, తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ మహిళా విభాగం కోశాధికారిణి కల్వ సుజాత అన్నారు. ఉగాది పచ్చడిలా నేటి సాంస్కృతిక ప్రదర్శనలు అన్నిరంగులు, రుచులతో కలబోసినట్లు ఉన్నాయని సంస్థ అధ్యక్షురాలు లయన్ లలితరావును ఎంతగానో అభినందించి ఉగాది, మహిళా దినోత్సవ శుభాకాంక్షలు, కళాకారులకు ఆశీస్సులు అందజేశారు. సంగీతం నృత్యం మాతాపితుర్లు, జననీజనకులు, శివపార్వతులు శృతిలయల వంటివారని కూచిపూడి నాట్యాచార్యులు డా. చలపతిశాస్త్రి అన్నారు. ఒకనాడు ప్రతీ పురుషుడి అభ్యున్నతి ఒక వెనుక స్త్రీ అనే నానుడి ఉండేది కానీ నేడు ప్రతీ స్త్రీ అభ్యున్నతి వెనుక పురుషుడి ప్రోత్సాహం, ప్రోత్సలం ఎంతో ఉంది.... ఉంటే కానీ మహిళలు ఏరంగంలోనూ రాణించలేరని సంస్థ అధ్యక్షురాలు లయన్ లలితారావు అన్నారు. గిన్నీస్ వరల్డ్ రికార్డ్స్ సాంస్కృతిక సంస్థ భారత్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో రవీంద్రభారతి ప్రధాన మందిరంలో సంస్థ అధ్యక్షురాలు లయన్ లలితారావు నిర్వహణ, సరస్వతీ ఉపాసకుడు దైవజ్ఞశర్మ సభాధ్యక్షతన అంతర్జాతీయ దినోత్సవం, శ్రీ విశ్వావసు నామ సంవత్సరం నామ సంవత్సర ఉగాది పురస్కారాల ప్రదానోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కల్వ సుజాత, ప్రత్యేక అతిథులు డా. ఏలేశ్వరపు చలపతిశాస్త్రి, చకిలం స్వప్న శ్రీనివాస్, రాధిక, కవిత ఫణిరాజు దంపతులు తదితరులతో కలిసి ప్రముఖ సంగీత గురువులు విష్ణుప్రియ, ఫణి రాజకుమారి, భారతి, శ్రీహరిప్రియ, రాధిక; నాట్యగురువులు ఝాన్సీరాణి, భవ్య, చంద్రశేఖర్, కాంతాల, గీత, సవిత, శైలూష, విజయలక్ష్మి, డా. కావ్యశ్రీ, కవితలను ఘనంగా సత్కరించి శ్రీ విశ్వావసు నారీ పురస్కారాలు, శ్రీ విశ్వావసు ఉగాది పురస్కారాలతోపాటు ఆయా కళాప్రదర్శనల్లో పాల్గొన్న చిన్నారి కళాకారులకు ఉగాది బాల పురస్కారాలు ప్రదానం చేసి ఎంతగానో అభినందించారు.

కల్వ సుజాతను పురస్కారంతో సత్కరిస్తున్న చలపతిశాస్త్రి, లలితారావు, దైవజ్ఞశర్మ, స్వప్న శ్రీనివాస్ తదితర అతిథులు

బిసిలకు 22 శాతం రిజర్వేషన్ కల్పించడం అభినందనీయం : ఆనంద్ బాబు

బోయిన్‌పల్లి మార్కెట్‌లో సిఎం రేవంత్ రెడ్డికి పాలాభిషేకం చేస్తున్న చైర్మన్ ఆనంద్ బాబు, వైస్ చైర్మన్ దేవుడు, జంపనప్రతాప్ తదితరులు

కంటోన్మెంట్,మార్చి 18 ప్రభాతవార్త: బిసీలకు విద్యా,ఉద్యోగాల్లో, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లను కల్పించేందుకు అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టి అమలు చేసినందుకు సిఎం రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయం చరిత్రపుటల్లో నిలుస్తుందని బోయిన్‌పల్లి మార్కెట్ చైర్మన్ అర్.అనంద్ బాబు, వై.ఎస్.చైర్మన్ డి.బి.దేవేందర్,కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్‌లు తెలిపారు. బిసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు అసెంబ్లీలో ఏక గ్రీవంగా తీర్మాణించినందుకు సంతోషం వ్యక్తం చేస్తూ మంగళవారం బోయిన్‌పల్లి మార్కెట్ యార్డు వద్ద సిఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, టీపిసీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, జిల్లా మంత్రి పొన్నం ప్రభా కర్‌ల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నాయకులు సి.సంతోష్ యాదవ్, పెద్దాల నర్సింహ్మ, భద్రి యాదవ్, సంతోష్, సాయి, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

తెలుగుదేశం పార్టీ వల్లనే బిజెపికి ఓట్లు పెరిగాయి

-టిడిపి సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు సాయిబాబా

ముషీరాబాద్, మార్చి 18, ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ వల్లనే తెలంగాణలో బీజేపీకి ఓట్లు పెరిగి, ఎనిమిది పార్లమెంట్ స్థానాలలో గెలిచారని టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా వ్యాఖ్యానించారు. మంగళవారం లోయర్‌ట్యాంక్‌బండ్‌లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణలో తెలుగుదేశంతో పొత్తు వల్ల బీజేపీ నష్టపోతుందని రాకేష్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. గత పార్లమెంట్ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ పోటీ చేయకుండా, బీజేపీ కోసం పనిచేయటం వల్లనే బీజేపీకి ఓట్లు పడ్డాయని గుర్తు చేశారు. 2000 సంవత్సరానికి ముందు బీజేపీ పరిస్థితి ఏమిటో గుర్తు చేసుకుని, రాకేష్‌రెడ్డి వ్యాఖ్యలను తక్షణమే వెనక్కు తీసుకోవాలని హెచ్చరించారు. అధికారపార్టీ కాంగ్రెస్‌తో కుమ్మక్కై కొతమంది ఎమ్మెల్యేలు అధికారం కోసం ప్రాకులాడుతున్నారని, ఇటువంటి నాయకులను బీజేపీ అధిష్టానం గమనించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నల్లెల్ల కిషోర్, బాలరాజ్‌గౌడ్ పాల్గొన్నారు.

పేరు : అద్వైత్ రామ్
తల్లిదండ్రులు నికిత, కార్తీక్

రుణాల రికవరీ ట్రిబ్యునల్-II, ఎదుట 1వ అంతస్తు, త్రివేణి కాంప్లెక్స్, అబిడ్స్, హైదరాబాద్ : పద్ధ

O. A. No. 398 OF 2024

రుణ రికవరీ ట్రిబ్యునల్ (ప్రొసీజర్) నిబంధనలు, 1993 యొక్క నిబంధన 5 యొక్క ఉప-నిబంధన 2(A)తో చదువబడే చట్టం యొక్క సెక్షన్ 19 యొక్క ఉప-సెక్షన్ (4) క్రింద సమ్మన్‌లు

వీరి మధ్యలో:
కెనరా బ్యాంక్
బంజారాహిల్స్ శాఖ ...అభ్యర్థి

మరియు

M/s. శ్రీ JSLV ఇన్‌ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ మరియు ఇద్దరు ఇతరులు ...ప్రతివాదులు

వీరికి,

1. M/s. శ్రీ JSLV ఇన్‌ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్, ఫ్లాట్ నం. 204, కల్పాణి హేవిటాట్, ఫ్లాట్ నం.468, ఫేజ్-3, రోడ్ నం.87, హైదరాబాద్, తెలంగాణ-500033.
దాని మేనేజింగ్ డైరెక్టర్‌చే ప్రాతినిధ్యం. ...అభ్యర్థి

ఇది ఇలా ఉండగా, గౌరవనీయ రుణాల రికవరీ ట్రిబ్యునల్-II, ఎదుట OA No.398 of 2024 దస్తరు అయింది.

ఇది ఇలా ఉండగా, గౌరవనీయ ట్రిబ్యునల్, మీ సంయుక్త రూ.1,20,07,400.41 (రూపాయలు ఒక కోటి ఇరవై లక్షల ఏడు వేల నాలుగు వందలు మరియు పైసలు నలభై ఒక్కటి మాత్రమే) యొక్క రుణాల రికవరీ కొరకు దాఖలైన (OA) చట్ట

యధావిధిగా రిజిస్ట్రేషన్లు చేసుకోవచ్చు

-కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి

వనస్థలిపురం. మార్చి.18.ప్రభాతవార్త

బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సాహెబ్ నగర్ కలన్ 201/1 సర్వేలో రిజిస్ట్రేషన్లు నిలిపివేయాలని ఫారెస్ట్ డిపార్ట్మెంట్ నుంచి సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీస్ కు ఉత్తరం రావడంతో సబ్ రిజిస్టర్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్లు నిలిపివేయడంతో స్పందించిన బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి వెంటనే సంబంధిత కాలనీ సంక్షేమ సంఘం సభ్యులతో కలిసి గతంలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి కి కలసి డిస్టిక్ ఫారెస్ట్ ఆఫీసర్ సుధాకర్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి కాలనీవాసులకు ఇబ్బందులు కలగకుండా యధావిధిగా రిజిస్ట్రేషన్లు చేసుకున్నందుకు ఎన్ఓసి సర్టిఫికెట్ జారి చేయాలని కోరారు. స్పందించిన డిఎఫ్ఓ మరియు ఎఫ్ఆర్ఓ ఽ రిజిస్ట్రేషన్లకు ఇబ్బందులు కలగకుండా వివీది సర్టిఫికెట్ ను జారీ చేయడం జరిగింది. ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని యధావిధిగా రిజిస్ట్రేషన్లు జరుపుకునేందుకు ఎన్ఓసి సర్టిఫికెట్ జారీ చేసినందుకు డ్రిస్ట్రిక్ట్ ఫారెస్ట్ ఆఫీసర్ గారికి (డిఎఫ్ఓ) మరియు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ గారికి (ఎఫ్ఆర్ఓ) కార్పొరేటర్ ధన్యవాదములు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు పురుషోత్తం రెడ్డి, సుధాకర్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి, రఘురాం నేత, శ్రీధర్ రావు, ధనరాజ్, రమణ విష్ణువర్ధన్ రెడ్డి, కాంత రావు,ప్రభాకర్,కృష్ణారావు,నవీన్, వికాస్, సురేష్ ఉన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి చేస్తా : వనిపల్లి

రంగారెడ్డి జిల్లా బి.జె.పి. అర్బన్ అధ్యక్షుడుగా నియమితులైన వనిపల్లి శ్రీనివాస్ రెడ్డిని సన్మానిస్తున్న కార్పొరేటర్లు ,నాయకులు.

వనస్థలిపురం. మార్చి.18.ప్రభాతవార్త

రంగారెడ్డి జిల్లా అర్బన్ లో అందరిని కలుపుకొని పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని రంగారెడ్డి అర్బన్ జిల్లా బి.జె.పి అధ్యక్షుడుగా నియమితులైన వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. వనస్థలిపురం లోని ఎన్.జి.ఓ.కాలనీలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... 1978 నుండి ఆర్.ఎస్.ఎస్. సంఘ్ పరివార్ లో పనిచేశానని,మలక్ పేట అసెంబ్లీ కన్వీనర్ గా 13 సంవత్సరాలు పనిచేశానని,పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పనిచేశానని,అధిష్టానం గుర్తించి నాకు పదవిని ఇచ్చిందన్నారు.భారతదేశం లో పలు రాష్ట్రలలో ఇటీవల జరిగిన ఎన్నికల్లో బి.జె.పి.విజయం సాధించిందన్నారు. రాబోయే ఎన్నికల్లో తెలంగాణా రాష్ట్రంలో బి.జె.పి.విజయం సాధించడం ఖాయమన్నారు.ఇటీవల తెలంగాణ లో జరిగిన ఎమ్.ఎల్.సి.ఎన్నికల్లో దాదాపు 48 నియోజకవర్గాలలో విజయం సాధించారన్నారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ లు వంగా మధుసూదన్ రెడ్డి,కొప్పుల నరసింహా రెడ్డి,మొద్దు లచ్చిరెడ్డి, ప్రేమ్ మహేందర్ రెడ్డి, నాయకులు కళ్లెం రవీందర్ రెడ్డి,పోచంపల్లి గిరిధర్,కొంతం నవకిశోర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రేణుక ఎల్లమ్మ ఆలయ నిర్మాణానికి విరాళం

తుర్కయంజాల్ మార్చి 18 (ప్రభాతవార్త)

తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి తుర్కయంజల్ కాశం గుట్టపై నిర్మిస్తున్న శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి అమ్మవారి ఆలయ నిర్మాణానికి గుర్రం శేఖర్ రెడ్డి రూ.5,00,116/ (ఐదు లక్షల నూట పదహారు రూపాయలు) విరాళం అందజే శారు. వారు మాట్లాడుతూ మున్సిపాలిటీ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో మంచిగా ఉండాలని ఆ దేవుని కోరుకుంటూ ఆ దేవుని ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మేతరి స్వామి,చెక్క మల్లయ్య, సహకార బ్యాంక్ మాజీ డైరెక్టర్ మేతరి అశోక్, చెక్క బల్ నరసింహ, చెక్క సుధాకర్, మైలరం బాబు రావు, కొమ్మని దయానంద్ ,మేతరి బాబు తదితరులు పాల్గొన్నారు

పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష కిట్లు పంపిణీ

వనస్థలిపురం మార్చి 18,ప్రభాతవార్త :

బీఎన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సాహెబ్ నగర్ గవర్నమెంట్ హై స్కూల్ లో వీ ఆర్ ఎడుకేషన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదోవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా ఎగ్జామ్ కిట్లను పంపిన చేసిన వీ ఆర్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ అధినేత ఐనాల వినయ్ పటేల్ గారు మరియు వైస్ ప్రెసిడెంట్ దుదిపాల శివ కుమార్ రెడ్డి గారు, ప్రధాన కార్యదర్శి మణి చందన్ రెడ్డి, కార్యదర్శి బొల్ల కళ్యాణ్ రాజ్, కోశాధికారి ఎమిరెడ్డి వరుణ్ రెడ్డి మరియు కమిటీ సభ్యులు మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు దినేష్ సర్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సంధ్భంగా వినయ్ పటేల్ మాట్లాడుతూ సాహెబ్ నగర్ పాఠశాల విద్యార్థులకు అధిక మార్కులు తెచ్చుకున్న వారికి కార్పొరేట్ కాలేజీలో ఉచితంగా చదువుపిస్తానని హామీ ఇచ్చారు.

భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల వర్ధంతి సభల పోస్టర్ ఆవిష్కరణ

సరూర్‌నగర్, మార్చి 18 ప్రభాతవార్త: దేశ స్వాతంత్ర్య పోరాటంలో యువ అమరవీరులైన షహీద్ భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల 94వ వర్ధంతికి సంబంధించిన సభల పోస్టర్‌ను మంగళవారం పివైఎల్ బాలాపూర్ కమిటీ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. స్థానిక బాలాపూర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు కొల్లూరు భీమేష్ తదితరులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 23న యువ అమరవీరుల వర్ధంతిని పురస్కరించుకొని ప్రగతిశీల యువజన సంఘం ఆధ్వర్యంలో సభలు, సమావేశాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కారమోల రాకేష్, కండ్లపల్లి నరేందర్, శంకర్, రాంచందర్, సందీప్ తదితరలు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలకు ప్రహరిగోడలు నిర్మించండి : ఎమ్మెల్యే

ఉప్పల్, మార్చి 18 ప్రభాతవార్త : రామంతాపూర్‌లోని ప్రగతినగర్, ఇందిరానగర్‌లోని ప్రభుత్వ పాఠశాలలకు అధనపు తరగతి గదుల నిర్మాణంతోపాటు, ప్రహరిగోడలు నిర్మించాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మంగళవారం స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ నరసింహారెడ్డిని కలిసి విన్నవించారు.ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పాఠశాలలకు సరైన విధంగా తరగతి గదులు లేకపోవడంతో ఇబ్బందులు వస్తున్నాయ ని, ప్రహరిగోడ కూడా నిర్మించాలని సూచించారు.దీనిపై ఎడ్యుకేషన్ డైరెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి తెలిపారు.

బిసి బిల్లు అసెంబ్లీలో ఆమోదం పొందడం అభినందనీయం: చేకోలేకర్ శ్రీనివాస్

మలక్ పేట, మార్చి 18, ప్రభాతవార్త: బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు సంబంధించిన బిల్లు అసెంబ్లీలో ఆమోదం పొందడం అభినందనీయమని టిపిసిసి ప్రధాన కార్యదర్శి చెకోలేకర్ శ్రీనివాస్ పేర్కొన్నారు. అసెంబ్లీలో బీసీలకు సంబంధించిన 42 శాతం రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందడంతో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చెకోలేకర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలతో కలిసి సలీం నగర్ లో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలియజేసి పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించి ప్రజలకు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ చారిత్రాత్మక ముందడుగు అని పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో బీసీ కులగలను చేపట్టి బీసీ బిల్లును అసెంబ్లీలో ఆమోదం తెలిపిన సీఎం రేవంత్ రెడ్డి బీసీల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా పార్లమెంటులో బిసి బిల్లు ను ప్రవేశపెట్టి ఆమో దం తెలియజేయలని డిమాండ్ చేశారు. రాష్ట్ర అసెంబ్లీలో బీసీ

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేస్తున్న టిపిసిసి ప్రధాన కార్యదర్శి చెకోలేకర్ శ్రీనివాస్ తదితరులు

బిల్లును ప్రవేశ పెట్టడం కాంగ్రెస్ పార్టీ నిబద్ధతకు నిదర్శనం అన్నారు. బీసీ బిల్లును అసెంబ్లీలో ఆమోదించడంతో బీసీలు, కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు జరుపుకుంటున్నరని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు లింగాల శ్రీనివాస్ గౌడ్, రాహుల్ సింగ్ , షాహెద్ ఖాన్, చక్రపాణి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కిషన్ సింగ్, మహమ్మద్ షకీల్, సాయి రాం, నాయకులు సంతోష్ , రోహిత్ వాసు తదితరులు పాల్గొన్నారు.

గుర్రంగూడ స్వామినారాయణనగర్ కాలనీలో డ్రైనేజీ సమస్యలు

-నిండిన మ్యాన్‌హోళ్లు.. రివర్స్‌లోకి ఇళ్ళల్లోకి వస్తున్న మురికినీరు
-పట్టించుకోని కార్పొరేషన్ అధికారులు.. అసహనం వ్యక్తం చేస్తున్న స్థానికులు

డ్రైనేజీ సమస్యలపై ఆందోళన వ్యక్తం చేస్తున్న గుర్రంగూడ స్వామి నారాయణరావునగర్ కాలనీవాసులు

డ్రైనేజీ పూడికతీతకు నోచుకోని నిండిన మ్యాన్‌హోళ్లు

సరూర్‌నగర్, మార్చి 18 ప్రభాతవార్త: బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని 7వ డివిజన్ స్వామి నారాయణనగర్ కాలనీలో డ్రైనేజీ సమస్యలతో స్థానికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ కాలనీలో భూగర్భ డ్రైనేజీకి సంబంధించిన మ్యాన్‌హోళ్లు నిండడంతో అందులోని మురికి నీరు ఇళ్ళల్లోకి పైప్‌లైన్ ద్వారా రివర్స్ వస్తుండడంతో పలు ఇళ్ళకు సంబంధించిన వారు తీవ్ర అవస్థలకు గురవుతున్నారు. స్థానిక రోడ్ నెంబర్ 3లో పరిస్థితి దారుణంగా తయారైంది. ఈ వీధిలో దాదాపు నెల రోజుల నుండి మ్యాన్‌హోళ్లు మురుగు నీటితో నిండినా బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌కు సంబంధించిన సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో పైప్‌లైన్ల గుండా మురికి నీరు ఇళ్ళల్లోకి చేరుతున్నది. దీంతో బాధిత ఇళ్లు దుర్గంధపూరితంగా మారుతున్నాయి. ఈ విషయమై కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు గుండెబోయిన నర్సింహ యాదవ్ బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్‌కు ఫిర్యాదు చేసి వారం రోజులకు పైగా అవుతున్నా డ్రైనేజీ సమస్య మాత్రం పరిష్కారం కాలేదు. దీంతో కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

పట్టించుకోని సానిటరీ ఇన్స్‌పెక్టర్..

స్వామి నారాయణనగర్ కాలనీలో డ్రైనేజీ సమస్యలతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నా సంబంధిత కార్పొరేషన్ సానిటరీ ఇన్స్‌పెక్టర్ వంకాయల యాదగిరి అసలు పట్టించుకోవడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కాలనీ సంక్షేమ సంఘం నాయకులు, కాలనీవాసులు స్థానిక మాజీ కార్పొరేటర్ గడ్డం లక్ష్మారెడ్డికి డ్రైనేజీ సమస్యలు దృష్టికి తేగా ఆయన కాలనీలో పర్యటించి పరిస్థితిని సమీక్షించారు. ఈ నేపథ్యంలో ఆయన కమీషనర్‌తో పాటు సానిటరీ ఇన్స్‌పెక్టర్‌కు సమస్య పరిష్కారం కోసం గల ఫోర్ వాహనాన్ని పంపించి డ్రైనేజీలు శుభ్రం చేయాలని కోరినా ఫలితం మాత్రం కానరావడం లేదు. గత కొన్ని రోజులుగా మాజీ కార్పొరేటర్ డ్రైనేజీ సమస్య పరిష్కారం కోసం సానిటరీ ఇన్స్‌పెక్టర్‌కు ఫోన్ చేసినా కనీసం లిఫ్ట్ చేయడం లేదు. దీంతో మాజీ కార్పొరేటర్ లక్ష్మారెడ్డి ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకొని మున్సిపల్ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయాలని నిర్ణయించారు. అధికారుల బాధ్యతారాహిత్యం వల్ల డ్రైనేజీ సమస్యలతో సతమతమవుతున్న స్వామి నారాయణనగర్ కాలనీవాసులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు.

ఘనంగా విద్యార్థులకు వీడ్కోలు

విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న కళాశాల వైస్ చైర్మన్ కసిరెడ్డి మాలతి రెడ్డి, సెక్రటరీ సీతారాంరెడ్డి ప్రిన్సిపాల్ వీణారెడ్డి తదితరులు

మలక్ పేట,మార్చి 18, ప్రభాతవార్త: దిల్ షుక్ నగర్ ఐడియల్ డిగ్రీ కాలేజ్ ఫర్ ఉమెన్ ఫైనల్ ఇయర్ విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కళాశాల వైస్ చైర్మన్ కసిరెడ్డి మాలతి రెడ్డి, కళాశాల కార్యదర్శి సీతారామరెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ వీణారెడ్డిలు విచ్చేసారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో, పట్టుదలతో తమ లక్ష్యసాధన కోసం కృషి చేయాలని పేర్కొన్నారు. విద్యార్థులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలని, అదేవిధంగా నూతన అంకురాలను ఆవిష్కరించడానికి తమ మేధస్సును పదును పెట్టాలని సూచించారు. అదేవిధంగా అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్లను, జ్ఞాపికలను అందజేశారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతి కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళా అబ్యున్నతితోనే అభివృద్ధి: జిన్నారం

మహిళలకు బహుమతులు అందజేస్తున్న జిన్నారం విట్టల్‌రెడ్డి

ఎల్.బి.నగర్, మార్చి 18 ప్రభాతవార్త: మహిళా అబ్యున్నతితోనే అభివృద్ధి సాధ్యమవుతుందని చైతన్యపురి డివిజన్ మాజీ కార్పొరేటర్ జిన్నారం విట్టల్‌రెడ్డి పేర్కొన్నారు. చైతన్యపురి డివిజన్ సత్యనారాయణపురం కాలనీలో చైతన్య మహిళా మండలి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిన్నారం విట్టల్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై పలువురు మహిళలను సన్మానించి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా మండలి అధ్యక్షురాలు ఇందిర, వైస్‌ప్రెసిడెంట్ రత్నకుమారి, సెక్రటరీ నందన, కోశాధికారి వెంకటలక్ష్మి, సలహాదారులు విద్యారెడ్డి, ఉష, మహాలక్ష్మి, కాలనీ అధ్యక్షులు కర్నాటి వెంకటేశ్వర్లు, సీనియర్ సిటిజన్స్ అధ్యక్షులు వెంకట్‌రెడ్డి, బిఆర్ఎస్ మాజి డివిజన్ ప్రెసిడెంట్ పవన్, శ్రీకాంత్‌గౌడ్, అంజి పాల్గొన్నారు.

షరీఫ్‌నగర్‌లో ఘనంగా ఇఫ్తార్ విందు

ఉపవాస దీక్ష ఉన్న ముస్లింకు ఖర్జూరా తినిపిస్తున్న చిగిరింత నర్సింహారెడ్డి

సరూర్‌నగర్, మార్చి 18 ప్రభాతవార్త: బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని 18వ డివిజన్ షరీఫ్‌నగర్‌లో భారత్ జోడో యాత్రి మహ్మద్ రియాజ్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి, బడంగ్‌పేట్ మాజీ మేయర్ చిగిరింత పారిజాత, మాజీ వైస్ చైర్మన్ చిగిరింత నర్సింహారెడ్డి, హైదరాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పన్నాల రాజేందర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్‌రెడ్డి, రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చిగిరింత దయాసాగర్‌రెడ్డి, పార్టీ నాయకులు సామ భాస్కర్‌రెడ్డి, సాయి, రియాసత్, ప్రవీణ్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

కళాకారిణి హిమతేజకు నాట్య మయూరి అవార్డు

కళాకారిణి హిమతేజకు నాట్య మయూరి అవార్డు అందజేస్తున్న నిర్వహకులు దృశ్యం.

రామంతాపూర్, మార్చి 18 ప్రభాతవార్త : రామంతాపూర్‌కు చెందిన కూచిపూడి నృత్య కళాకారిణి సాయి స్వరని మ్యూజిక్ డాన్స్ అకాడమీ వ్యవస్థాపకురాలు కునూరు హిమతేజకు నాట్య మయూరి అవార్డు దక్కింది. ఈ మేరకు సోమవారం జరిగిన కార్యక్రమంలో ఆమెకు అవార్డు అందజేశారు. గత కొన్ని సంవత్సరాలుగా కూచిపూడి నృత్యంలో బాలబాలికలకు శిక్షణ ఇస్తూ కళాకారులకు గుర్తింపు తీసుకుని వస్తున్నారని పలువురు వ్యక్తలు పేర్కొన్నారు. రోజా క్రియేషన్స్ నాట్య మయూరి అవార్డుతోపాటు, 2025 ఉమెన్ ఎక్లలెన్సీ అవార్డు ప్రకటించినట్లు తెలిపారు. సుందరయ్య కళాభవన్‌లో జరిగిన కార్యక్రమంలో కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి, కావ్యరెడ్డి, ఆలేటి శ్యాంసుందర్, మాజీ ఎమ్మెల్యే కాట్రగడ్డ ప్రసూన, తెలుగు యూనివర్సిటీ టూరిజం విభాగం అధిపతి డాక్టర్ వనజ కలిసి హితతేజకు అవార్డు అందజేశారు.కార్యక్రమంలో సంస్థ సభ్యులు సూర సునీత, భవానీరెడ్డి, మంజుల, కాంచన, జోషి, ఉమాదేవి పాల్గొన్నారు.

గ్రీన్‌హిల్స్ కాలనీలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

కార్యక్రమంలో మాట్లాడుతున్న పుష్పలతరెడ్డి

ఎల్.బి.నగర్, మార్చి 18 ప్రభాతవార్త: ఆర్కేపురం డివిజన్ గ్రీన్‌హిల్స్ కాలనీలో అబ్యుదయ మహిళా మండలి అసోసియేషన్ అధ్యక్షురాలు సి.పుష్పలతరెడ్డి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పుష్పలతరెడ్డి మాట్లాడుతూ సృష్టికి మూలమే మహిళా అని, మహిళలేనిదే మానవ మనుగడ లేదన్నారు. స్త్రీలు సమాజానికి వెన్నుముక లాంటివారని, కొన్ని ప్రాంతాలలో ఇప్పటికీ లింగ సమానత్వం లేదని, లింగ సమానత్వం గల సమాజాన్ని నిర్మించేందుకు అందరం ముందుకు రావాలన్నారు. నేటి మహిళ అన్ని రంగాలలో రాణిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తుందన్నారు. భవిష్యత్తులో కూడా అబ్యుదయ మహిళా మండలి ఆధ్వర్యంలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని, పేదవారిని ఆదుకునేందుకు తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ డాక్టర్ అర్చనారెడ్డి, ట్రెజరర్ కే.కృష్ణవేణి, వైస్‌ప్రెసిడెంట్ జి.గీతారెడ్డి, పి.విజయలక్ష్మి కమిటీ సబ్యులు పాల్గొన్నారు.

ఆత్మ రక్షణకు మార్షల్ ఆర్ట్స్ దోహదం

-సినీ నటుడు సుమన్

దాచపల్లి తన్విత బ్లాక్ బెల్టును అందజేస్తున్న సినీ నటుడు సుమన్

మలక్ పేట ,మార్చి 18, ప్రభాతవార్త: ఆత్మరక్షణకు మార్షల్ ఆర్ట్స్ దోహదపడతాయని ప్రముఖ సినీ నటుడు సుమన్ పేర్కొన్నారు. ఇటీవల నిర్వహించిన కరాటే పోటీలలో రెండవ తరగతి చదువుతున్న దాచపల్లి తన్విత బ్లాక్ బెల్ట్ సాధించగా సినీ నటుడు సుమన్ చేతుల మీదగా బ్లాక్ బెల్ట్ ను, జ్ఞాపికను అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నతనంలోనే కరాటే లో బ్లాక్ బెల్ట్ సాధించడం గొప్ప విషయం దాచపల్లి తన్వితను అభినందించారు. ప్రతి ఒక్కరూ మార్షల్ ఆర్ట్స్ లో శిక్షణ పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ విద్యావేత్త కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సామూహిక ఉపనయన కార్యక్రమం

మల్కాజిగిరి మార్చి18,ప్రభాతవార్త :

శ్రీ మదానానంద ధార్మిక సేవా పరిషత్, హైద్రాబాద్ వారు లోక కళ్యాణార్థము నిర్వహించిన సామూహిక ఉపనయన కార్యక్రమం మంగళవారం విజయవంతమైనది సుమారుగా 20 మంది వటువులకి ఉపనయన కార్యక్రమం నిర్వహించారు.,ఇందులో వేదపండితులు బ్రహ్మశ్రీ,మంచినీళ్ల రామశర్మ మృత్యుంజయ శర్మ నటరాజ శర్మ సాయిదీక్షిత్ శర్మ తదితర పండిత బృందం కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ ఆధ్యాత్మికవేత్త మదునూరి వెంకటరామ శర్మ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శివాలయ ధర్మకర్తలు మరియు అర్చకులు శ్రీకాంత్ శర్మ పాల్గొన్నారు. సుమారుగా 500 మంది ప్రజలకు అన్నప్రసాద వితరణ చేశారు.

కలుషిత నీటి సమస్య తలెత్తకుండా చర్యలు

-కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి

బస్తీలో పర్యటిస్తున్న కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి

సైదాబాద్, మార్చి 18 ప్రభాతవార్త: సైదాబాద్ డివిజన్ పరిధిలోని పూసలబస్తీ శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం పరిసరాల్లో కలుషిత నీటి సమస్యను పరిష్కరించడానికి వెంటనే తగిన చర్యలు చేపట్టాలని కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి అధికారులకు సూచించారు. పూసలబస్తీలోని కొన్ని ప్రాంతాల్లో కలుషిత నీరు వస్తుందని స్థానికులు కార్పొరేటర్‌కు ఫిర్యాదు చేయడంతో మంగళవారం వాటర్‌వర్క్స్ అధికారులతో కలసి బస్తీలో పర్యటించి సమస్యను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ కొత్తకాపు అరుణ మాట్లాడుతూ డివిజన్ పరిధిలో ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదుల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండి తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వాటర్‌వర్క్స్ మేనేజర్ శ్రవణ్ కుమార్, లైన్‌మెన్ ప్రవీణ్, బస్తీ వాసులు భాను ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా సాధికారత అవార్డు అందుకున్న ఉషాకిరణ్

సినీ హీరో సుమన్ చేతుల అవార్డు అందుకుంటున్న ఉషాకిరణ్

సైదాబాద్, మార్చి 18 ప్రభాతవార్త: తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో యామిని స్టూడియోస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం సాంస్కృతిక కార్యదర్శి కనకతార సారధ్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో భాగంగా రవీంద్రభారతిలో జరిగిన కార్యక్రమంలో సినీ హీరో సుమన్ చేతుల మీదుగా ప్రముఖ సామాజిక వేత్త, ఆదివాసి, ఏకలవ్య నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు వల్లభాయ్ ఉషా కిరణ్ తెలంగాణ మహిళా సాధికారత అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఉషాకిరణ్ మాట్లాడుతూ ఈ అవార్డు రావడం తన సామాజిక బాధ్యతను మరింత పెంచిందన్నారు. నేటి ఆధునిక సమాజంలో కూడా మహిళల పట్ల వివక్ష తొలగిపోలేదన్నారు. మహిళల్లో కష్టపడి పని చేసే తత్వం పురుషుల కంటే ఎక్కువగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో వివిధ సంఘాల ప్రతినిధులు, నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ ప్రతినిధులు,పాల్గొన్నారు.

రాజీవ్ యువ వికాస్‌తో 5 లక్షల మంది నిరుద్యోగులకు లబ్ది

- రాష్ట్ర కన్వీనర్ బొమ్మల యాదయ్య

సైదాబాద్, మార్చి 18 ప్రభాతవార్త: రాజీవ్ యువ వికాస్ పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించడంతో ఐఎస్ సదన్ డివిజన్ డిఎస్‌నగర్‌లో టిపిసిసి ఎస్‌సి విభాగం రాష్ట్ర కన్వీనర్ బొమ్మల యాదయ్య ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి అనంతరం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. బాణా సంచా కాల్చి హర్షం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా బొమ్మల యాదయ్య మాట్లాడుతూ రూ.6వేల కోట్లతో రాజీవ్ యువ వికాస్ పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించడం జరిగిందని, దీని వల్ల బడుగు బలహీన వర్గాలకు చెందిన నిరుద్యోగులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ అసో